క్షీణిస్తున్న గాలి నాణ్యత

-కాలుష్య కష్టాలు.. ఎవరూ పట్టించుకోరు
-నగరంలో తీరుమార్చుకోని పరిశ్రమలు
-ఘాటైన వాసనలు, రసాయనాల విడుదలపై స్థానికుల ఫిర్యాదులు

హైదరాబాద్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ పరిసర ప్రాంతాలు పర్యావరణ పరంగా తీవ్రంగా నష్టాన్ని మూటగట్టుకుంటున్నాయి. పరిశ్రమల నుంచి విడుదలయ్యే వ్యర్థాలతో గాలి, నీరు, భూమి కాలుష్య కోరల్లో చిక్కుకుంటున్నాయి. ఫలితంగా ఆయా ప్రాంతాల్లో నివసించే ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) అధికారులకు పరిశ్రమల కాలుష్యంపై ఫిర్యాదులు అందుతున్నప్పటికి పరిస్థితుల్లో మార్పు కనిపించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఫలితంగా యథారా జ.. తథాప్రజ అన్నట్లు కాలుష్యంలో కాలం వెళ్ల దీయాల్సి వస్తోందని, ఆరోగ్యం చెడిపోయి ఆసు పత్రులపాలవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పారిశ్రామిక ప్రాంతాల్లో నిత్యం అవస్థలు

పటాన్‌చెరు, రామచంద్రాపురం, బొల్లారం, జీడిమెట్ల, బాలానగర్, సనత్‌నగర్, పాశమైలారం, బాచుపల్లి, సనత్‌నగర్, చర్లపల్లి, కాటేదాన్, నాచారం, కాజీపూర్, కిష్టాయిపల్లి, అమీన్‌పూర్, బాచుపల్లి, నిజాంపేట్ పరిశర ప్రాంతాల్లో కాలుష్యకారక పరిశ్రమలు అధిక సంఖ్యలో ఉన్నాయి. ఇందులో అత్యంత ప్రమాదకరమైన రెడ్ కేటగిరీ పరిశ్రమలు వేల సంఖ్యలో ఉన్నట్లు కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (సీపీసీబీ) గుర్తించింది. నక్కవాగు, అమీన్‌పూర్ చెరువు, సుల్తాన్‌పూర్ తదితర ప్రాంతాల్లో చెరువుల్లో ప్రమాదకర స్థాయిలో భారీ లోహాలు, ద్రావణాలు, రసాయన అవశేషాలు ఉన్నట్లు తేలింది. రాత్రి వేళల్లో పారిశ్రామిక వ్యర్థాలను నేరుగా వరద కాల్వల్లో విడుస్తున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. ఘాటైన వాసనకు ఊపిరి పీల్చుకోవడం కష్టంగా మారుతోందని స్థానికులు పేర్కొంటున్నారు. భూగర్భజలాలు సైతం కలుషితమవుతున్నాయి. పరిశ్రమల నుంచి విడుదలయ్యే వ్యర్థాల ప్రభావంతో చెరువుల్లో చేపలు, ఇతర జలచరాలు మృత్యువాతపడుతున్న సంఘటనలు వెలుగుచూస్తున్నాయి. నాచారం పారిశ్రామిక ప్రాంతంలో కాలుష్యాన్ని తగ్గించడం, పచ్చదనం పెంపొందించడం, పర్యావరణ పరిరక్షణకు హెచ్ ఎండీఏ శ్రీకారం చుట్టింది. హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో పీఎం 2.5, పీఎం 10,సల్ఫర్ డయాక్సైడ్, నైట్రోజన్ ఆక్సైడ్, కార్బన్ మోనాక్సైడ్ భారీ లోహాలు ఉన్నట్లు నివేదికలు చెబుతున్నాయి. దీనికి ప్రధానంగా పారిశ్రామిక ఉద్గారాలు కారణంగా కనిపిస్తున్నాయి. ఆపై వాహనాలు, నిర్మాణ వ్యర్థాలు గాలిలో ధూళికణాల సంఖ్య పెరగడానికి సహకరిస్తున్నాయి.

బల్క్ డ్రగ్స్ పరిశ్రమలతో ప్రమాదం

ప్రపంచ బల్క్ డ్రగ్స్ ఉత్పత్తిలో హైదరాబాద్ వాటా సుమారు 40 శాతం ఉంటుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఈ పరిశ్రమలతో విపరీతమైన కాలుష్యం వెలువడుతోందని అభిప్రాయపడుతున్నారు. కాలుష్య వ్యర్థాలను సక్రమ పద్ధతిలో ట్రీట్‌మెంట్ ప్లాంట్లకు తరలించడంలో పరిశ్రమల యాజమాన్యాలు నిర్లక్ష్యం చేస్తున్నాయి. ట్యాంకర్లతో తరలించి మూసీ, వరద కాల్వలు, ఇతర నిర్జన ప్రదేశాల్లో పారబోస్తున్న సంఘటనలు వెలుగు చూస్తున్నాయి. అమీన్‌పూర్, నిజాంపేట్, బాచుపల్లి, పాశమైలారం తదితర ప్రాంతాల్లో శ్వాసకోశ, చర్మ సంబంధిత, ఇతర ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి.

అధికారుల తీరుపై ఆరోపణలు

జీడిమెట్ల, బాలానగర్, చర్లపల్లి, బాచుపల్లి, పటాన్‌చెరు, పాశమైలారం తదతర ప్రాంతాల్లో కాలుష్య వ్యర్థాలను నిబంధనలకు విరుద్ధంగా విచ్చలవిడిగా పరిశ్రమలు ఆరుబయట పారబోస్తున్నాయని ఫిర్యాదులు చేస్తున్నా పీసీబీ అధికారులు స్పందించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఎన్ని దఫాలు ఫిర్యాదులు ఇచ్చినా వారి నుంచి ఆశించిన మేరకు స్పందన కనిపించడం లేదంటున్నారు. అడపాదడపా తనిఖీలు చేపడుతూ మమ అనిపించేస్తున్నారని అంటున్నారు. పరిశ్రమల యాజమాన్యాలు ఇచ్చే తాయిలాలకు ఆశపడి కఠిన చర్యలు తీసుకోవడానికి వెనుకాడుతున్నారని ఆరోపిస్తున్నారు. పీసీబీలో సుమారు 10 నుంచి 15 మంది సిబ్బందిపై అవినీతి ఆరోపణలు వినిపిస్తున్నాయి.

హైదరాబాద్ వార్త

భగ్గుమంటున్న భాగ్యనగరం

హైదరాబాద్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

సూర్యుడు మండే అగ్ని గోళంగా మారిపోయాడు. వేడి మామూలుగా లేదు. నగరంలో ఏప్రిల్ నుంచే ఎండలు దంచికొడుతున్నాయి. ఎండల తీవ్రత, ఉక్కపోతతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్న పరిస్థితి. ఉదయం10 గంటల నుంచి మధ్యాహ్నం 4 గంటల వరకు బయట తిరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని భారత వాతావరణ విభాగం అధికారులు కీలక సూచనలు చేశారు. ప్రస్తుతం గరిష్ట ఉష్ణోగ్రతలు 38నుంచి 39 డిగ్రీల వరకు నమోదవుతున్నాయి.ఆదివారం 39.5 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది ఎండల తీవ్రత ఎక్కువగా ఉండనుందని అధికారులు అంచనా వేస్తున్నారు. సాధారణం కంటే 2 నుంచి 4 డిగ్రీలు అధికంగా గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.హైదరాబాద్‌లోనూ గత రెండు రోజుల్లో 2 డిగ్రీలు పెరిగాయని అధికారులు తెలిపారు. పిల్లలు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు.ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో డీహైడ్రేషన్ బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా వృద్ధులు, పిల్లలు చాలా అప్రమత్తంగా ఉండాలని పేర్కొంటున్నారు. గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 5 డిగ్రీలు పైబడితే వడగాలుల అలర్ట్ జారీ చేస్తామని ఐఎండీ అధికారులు వెల్లడించారు.

ఈ జాగ్రత్తలు పాటించండి..

ఇంట్లో ఉన్నప్పుడు ఏసీ లేదా ఫ్యాన్లు, కూలర్ల కింద ఉండాలి. ఇంట్లోకి వేడి గాలులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. వడగాల్పులు ఇంట్లోకి చేరకుండా కర్టెన్లు ఉపయోగించాలి. వదులుగా ఉండే కాటన్ దుస్తులు మాత్రమే ధరించాలి. ఇవి చెమటను పీల్చి శరీరం చల్లబడేటట్లు చేస్తాయి. ఉదయం 11 తర్వాత మధ్యాహ్నం 4 లోపు ఎండలో తిరగకపోవటమే మంచిది. ఒకవేళ అత్యవసర పనిపై బయటకు వెళ్తే.. గొడుగు తప్పని సరిగా ఉపయోగించాలి. ఇంట్లో ఉన్నా.. తరచూ నీరు తాగాలి. ఉప్పు కలిపిన నిమ్మరసం లేదా మజ్జిగ, కొబ్బరి నీళ్లు తీసుకుంటే ఎలక్ట్రోలైట్స్ పుష్కలంగా లభించి వడదెబ్బ బారిన పడకుండా కాపాడతాయి. ప్రతి ఒక్కరూ రోజుకు కనీసం 3 లీటర్ల నీరు తాగాలి. ఎండలో పని చేసేవారు మరో లీటరు అదనంగా తీసుకోవాలి. వేసవిలో కలుషిత నీళ్ల ముప్పు అధికం. ఎక్కడ పడితే అక్కడ నీళ్లు తాగడం సరికాదు. బయటకు వెళ్లినప్పుడు ఇంటి నుంచి నీళ్ల బాటిల్ తీసుకెళ్లటం ఉత్తమమైన పని. తాజాగా వండిన ఆహారం తీసుకోవడంతో పాటు బయట తినడం మానుకోవాలి. మధుమేహం, అధిక రక్తపోటు ఉన్న రోగులు మరింత అప్రమత్తంగా ఉండి.

నగరంలో రౌడీ షీటర్లకు డ్రగ్ టెస్టులు

-ఉస్మానియా,గాంధీ, ఎర్రగడ్డ ఆస్పత్రుల్లో పరీక్షలు
-189 మంది రౌడీ షీటర్లకు గంజాయి పాజిటివ్

హైదరాబాద్,ఏప్రిల్ 10, ప్రభాతవార్త

హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో రౌడీ షీటర్లపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. నగరంలో పలు చోట్ల రౌడీల ఆగడాలు మితిమీరిపోతున్నారు. ఈ నేపథ్యంలో నగర పోలీస్ కమిషనర్ విసి సజ్జనార్ ఆదేశాలతో రంగంలోకి దిగిన పోలీసులు రౌడీ షీటర్లకు డ్రగ్ టెస్టులు నిర్వహిస్తున్నారు. హైదరాబాద్‌లో ప్రస్తుతం 1300 మందికి పైగా రౌడీ షీటర్లు ఉండగా 239 మందికి పైగా డ్రగ్ టెస్టులను నిర్వహించారు. ఇందులో 189 మందికి గంజాయి పాజిటివ్,మిగిలిన 50 మందికి నెగటివ్ వచ్చినట్లు పోలీసులు నిర్ధారించారు.వీరంతా గంజాయికి అలవాటు పడినట్లు పోలీసులు గుర్తించారు. గంజాయి ఎక్కడ నుంచి వస్తుందంటూ వారిని పోలీసులు విచారిస్తున్నారు. గాంధీ ఆసుపత్రిలో 70 మందికి పరీక్షలు నిర్వహించగా 44 మందికి పాజిటివ్, 26 మందికి నెగటివ్ వచ్చింది. అలాగే ఉస్మానియా ఆసుపత్రిలో 80 మందికి పరీక్షలు చేయగా 59 మందికి పాజిటివ్, 21 మందికి నెగటివ్, ఎర్రగడ్డ మానసిక ఆసుపత్రిలో 89 మందికి పరీక్షలు చేయగా 86 మందికి పాజిటివ్, ముగ్గురికి నెగటివ్ వచ్చింది.ఎర్రగడ్డ మానసిక చికిత్సాలయంలో పరీక్షించిన వారిలో అత్యధికంగా పాజిటివ్ కేసులు నమోదయినట్లు పోలీసులు గుర్తించారు. డ్రగ్ టెస్టులో పాజిటివ్ వచ్చిన వారిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. ఈ పరీక్షల అనంతరం వారికి వైద్యులు, మానసిక నిపుణులతో కౌన్సెలింగ్ నిర్వహించారు. డ్రగ్స్ వినియోగించే వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని నగర పోలీసులు ఈ సందర్భంగా హెచ్చరించారు. మరోవైపు పాతబస్తీ రాజేంద్రనగర్ జోన్ చంద్రాయణగుట్టలో గురువారం అర్ధరాత్రి పలువురు రౌడీషీటర్లకు డ్రగ్స్ టెస్టులను పోలీసులు నిర్వహించారు. ఈ సందర్భంగా రౌడీ షీటర్లు మతీన్ జబ్రీ, హశంలతోపాటు రెహన్, వజహత్ అలీలకు నిర్వహించిన టెస్టులో పాజిటివ్ వచ్చింది. దాంతో వారిని చంద్రాయణగట్ట పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం జ్యుడిషీయల్ అధికారుల ఎదుట వారిని పోలీసులు హాజరుపరిచారు.

బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకూడదు

: ఎంఎంసీ కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి

సిబ్బందితో మాట్లాడుతున్న కమిషనర్

హయత్ నగర్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త : బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా ఇంటి వద్ద చెత్త తరలింపు ఆటోలలో వేయాలని మల్కాజ్ గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ వినయ్ కృష్ణా రెడ్డి సూచించారు. 99 రోజుల కార్యాచరణ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆయన శుక్రవారం ఎంఎంసీ పరిధిలోని శారదా నగర్, శారదా నగర్ ఫేస్3, కల్వంచ శ్రీనగర్ కాలనీ, అమంగల్ ప్రాంతాల్లో అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా చెత్త తరలింపు ఆటో డ్రైవర్లతో మాట్లా డారు. చెత్తను ప్రతిరోజు సమయానికి సేకరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా నివారించేందుకు మిని కంటైనర్లు ఏర్పాటు చేయాలన్నారు. భవన నిర్మాణ వ్యర్థాలను ఎప్ప టికప్పుడు తొలగించేలా అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. అలాగే పెండింగ్ లో ఉన్న ప్రాపర్టీ ట్యాక్స్ చెల్లించాలని తెలిపా రు. శారదానగర్ లో తనిఖీలు చేపట్టిన కమీషనర్ వర్షపు నీరు మరియు డ్రైనేజీ నీరు కలిసి పోవడం వంటి సమస్యపై అధికారులతో చర్చించారు. కలుషిత నీరు, ఓవర్ ఫ్లో సమస్యలు ఉత్పన్నం కాకుండా వర్షపు నీటి కాలు వలు, డ్రైనేజీ వాటర్ లైన్ వేరువేరుగా ఏర్పాటు చేయాలని సూచించారు. వాణిజ్య సంస్థలు తప్పనిసరిగా ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలన్నారు. స్పష్టం చేశారు. నూతన నిర్మాణ దారులకు సెట్‌బ్యాక్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలన్నారు.

మెహిదీపట్నంలో స్కైవాక్ నిర్మాణ పనులు..ట్రాఫిక్ మళ్లింపు

కార్వాన్, ఏప్రిల్ 10,ప్రభాతవార్త : మెహిదీపట్నం రైతుబజార్ బస్ స్టాప్ వద్ద స్కైవాక్ నిర్మాణ పనుల దృష్ట్యా మాసబ్ ట్యాంక్, ఎన్.ఎం.డి.సి, సరోజిని ఐ హాస్పిటల్ వైపు నుండి మెహిదీపట్నం రైతుబజార్,రేతి బౌలి,నానల్ నగర్ వైపు వెళ్లే వాహనాలను పి.వి.ఎన్.ఆర్ ఎక్స్‌ప్రెస్‌వే పిల్లర్ నెం.2,3 అజీజియా మసీదు వద్దమళ్లిస్తూ మెరాజ్ కేఫ్ వద్ద కుడి వైపుకు తిరిగి,మెహిదీపట్నం పిల్లర్ నెం.15వద్ద తిరిగి ప్రధాన మార్గంలోకి చేరుకోవాల్సి ఉంటుందని,ప్రజలు సహకరించాలని హైదరాబాద్ నగర ట్రాఫిక్జా యింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ డి.జోయల్ డేవిస్ ఐపీఎస్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ.. మెహిదీపట్నం రైతుబజార్ మరియు బస్ స్టాప్ వద్ద జరుగుతున్న స్కైవాక్ నిర్మాణ పనుల దృష్ట్యా,ట్రాఫిక్ రద్దీని నివారించడానికి శుక్రవారం అర్ధరాత్రి రాత్రి12 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు ఈ విధంగా ట్రాఫిక్ మళ్లింపులు అమలులో ఉంటాయన్నారు.మెహిదీపట్నం వైపు వెళ్లే వాహనదారులు పైన పేర్కొన్న ట్రాఫిక్ మళ్లింపులను గమనించి,తమ గమ్యస్థానాలకు చేరుకోవడానికి ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని, హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని కోరుతున్నామన్నారు.

కళాకారులు తమ కళతో సమాజాన్ని ప్రభావితం చేయాలి

- విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి

కార్యక్రమంలో పాల్గొన్న ఆకునూరి మురళి, చిత్రంలో ఆచార్య ఘంటా చక్రపాణి తదితరులున్నారు.

జూబ్లీహిల్స్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త: కళాకారులు తమ కళతో సమాజాన్ని ప్రభావితం చేయాలని విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ, తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో సామాజిక సాధికారత వారోత్సవాలలో భాగంగా మూడు రోజుల పాటు జరిగిన చిత్ర కళా శిబిరం ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కళాకారుల సృజనాత్మక సామర్థ్యాలు, చిత్ర రూపాలు తనను బాగా ఆకట్టుకున్నాయని, వాటి పట్ల ఎంతగానో ముగ్ధులైనట్లు వెల్లడించారు. మూడు రోజుల శిబిరంలో పాల్గొన్న కళాకారులను ప్రశంసించారు. సామాజిక సాధికార వారోత్సవాలు ఇంత ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. చిత్రకారులు గీసిన ఆ చిత్రాలన్నీ వారి సాంఘిక స్పృహను చాటిచెబుతున్నాయని, యూనివర్సిటీ విధానాలను ప్రతిబింబించేలా ఉన్నాయని ఆనందాన్ని వ్యక్త పర్చారు. ఇంతకాలం విద్యకు దూరంగా ఆదివాసీలకు, ట్రాన్స్ జెండర్‌లకు ఉచిత విద్యను అందించడం మంచి పరిణామంగా పేర్కొంటూ వీసీని అభినందించారు. విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య ఘంటా చక్రపాణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మూడు రోజుల పాటు జరిగిన ఈ శిబిరంలో కళాకారులు తమ ఆలోచనలు, అనుభవాలను, సృజనాత్మక ఆలోచనలకు శక్తిగా మలుచుకున్నారని, కళాకారులు సృష్టించిన చిత్రాలు గ్రామీణ, నిరుపేద వర్గాల విద్యార్థులకు స్ఫూర్తిగా నిలిచాయని, యూనివర్సిటీ లో అభ్యసించే విద్యార్థులకు ఈ చిత్రాలు స్ఫూర్తిగా నిలుస్తాయనే ఆశాభావాన్ని ప్రొ.చక్రపాణి వ్యక్త పర్చారు.ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అకాడమిక్ డైరెక్టర్ ప్రొ.జి. పుష్ప చక్రపాణి; పీసీ ఓఎస్డీ ప్రొ. రబింద్రనాథ్ సోలమన్, ప్రొ. పల్లవీ కాబడే, ప్రొ. ఆనంద్ పవార్, ప్రఖ్యాత ఆర్టిస్ట్ శ్రీ ఎం.వి. రమణారెడ్డి, ఉద్యోగ సంఘాల నేతలు, అన్ని విభాగాల అధిపతులు, డీన్స్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది తదితరు లు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా వర్సిటీలో జరిగిన 'ఆర్థిక సంస్కర ణలు, భారత రాజ్యాంగం-విభేదాలు, భవిష్యత్ దిశ' అనే అంశంపై నిర్వ హించిన సదస్సులో ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ఆచార్య వి. బాలకి ష్టారెడ్డి పాల్గొని మాట్లాడారు. సామాజిక ప్రగతికి సమగ్ర సంస్కరణలే కీలకమన్నారు.

మహిళా భద్రత కోసం 'షీ నేత్ర టీమ్స్'

-జోన్‌కో బృందం చొప్పున 7 ప్రత్యేక టీమ్‌లు -అత్యాధునిక కెమెరా డిటెక్టర్లను అందజేసిన సిపి సజ్జనార్

హైదరాబాద్,ఏప్రిల్ 10, ప్రభాతవార్త

మహిళల ఆత్మగౌరవానికి, వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించే రహస్య కెమెరాల గుట్టు రట్టు చేసేందుకు హైదరాబాద్ పోలీసు విభాగం సరికొత్త అస్త్రాన్ని సిద్ధం చేసింది. హోటళ్లు, మాల్స్, హాస్టళ్లు, విద్యాసంస్థలతో పాటు వ్యాపార, వాణిజ్య సముదాయాల్లో నిఘా కెమెరాల ముప్పు నుంచి రక్షణ కల్పించేందుకు షీ నేత్ర టీమ్స్‌ను ఏర్పాటు చేసింది. నగర కమిషనరేట్ పరిధిలోని ఏడు జోన్లకు ఒక్కో బృందం చొప్పున మొత్తం ఏడు షీ నేత్ర ప్రత్యేక టీమ్‌లను రంగంలోకి దింపింది. ఈ బృందాలకు అత్యాధునిక కెమెరా డిటెక్టర్ల వినియోగం, తనిఖీల సమయంలో పాటించాల్సిన నిబంధనల ఎస్‌వోపీపై రెండు దశల్లో పూర్తిస్థాయి శిక్షణ ఇచ్చారు. బషీర్‌బాగ్‌లోని పాత కమిషనరేట్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో సీపీ సజ్జనార్ ఈ ప్రత్యేక బృందాలకు కెమెరా డిటెక్టర్ పరికరాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షాపింగ్ మాల్స్‌లోని ట్రయల్ రూమ్‌లు, ఆస్పత్రులు, హోటళ్లు, హాస్టళ్లలో రహస్యంగా కెమెరాలు అమర్చి మహిళల గోప్యతకు భంగం కలిగించే ఘటనలపై ఉక్కుపాదం మోపుతామన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి ఈ ఏడు బృందాల ద్వారా నగర వ్యాప్తంగా ముమ్మరంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. తమ ప్రాంగణాల్లోని ప్రైవేటు ప్రదేశాల్లో రహస్య కెమెరాలు లేవని నిర్ధారించుకోవాల్సిన పూర్తి బాధ్యత ఆయా యాజమాన్యాలదేనని స్పష్టం చేశారు. నిబంధనలు అతిక్రమిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించే ప్రసక్తే లేదని, అజాగ్రత్తగా ఉన్న లేదా కెమెరాలు లభ్యమైనా సంబంధిత యాజమాన్యాలపై అత్యంత కఠినమైన క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

షీ టీమ్ బృందాలకు కెమెరా డిటెక్టర్ పరికరాలను అందచేస్తున్న సీపీ సజ్జనార్, చిత్రంలో అదనపు సీపీ (క్రైమ్స్) శ్రీనివాసులు, డీసీపీ డాక్టర్ లావణ్య తదితరులు

అవసరమైతే ఆయా సంస్థలను బాధ్యులైన ఉద్యోగులను బ్లాక్‌లిస్టులో చేసేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.ప్రతి సంస్థ తప్పనిసరిగా కస్టమర్ సేఫ్టీ అనే చార్జీని నియమించుకోవాలని, వీరు షీ టీమ్స్‌కు నోడల్ ఏజెన్సీగా వ్యవహరించాలని సూచించారు. వీరికి పోలీసులు ఆధ్వర్యంలో శిక్షణ ఇస్తామని, కెమెరా డిటెక్టర్లను యాజమాన్యం సమకూర్చుకోవాలని తెలిపారు. నిరంతరం తనిఖీలు చేస్తూ తమ ప్రాంగణం సురక్షితమని ధృవీకరించుకోవాల్సిన బాధ్యత వారిపైనే ఉంటుందన్నారు. మహిళల భద్రత సమిష్టి బాధ్యతని, ప్రజలు ఎక్కడైనా అనుమానాస్పద వస్తువులను గుర్తిస్తే వెంటనే డయల్ 100, 112 లేదా షీ టీమ్స్ నంబర్ 9490616555కు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు సీపీ (క్రైమ్స్) శ్రీనివాసులు, మహిళా భద్రతా విభాగం డీసీపీ డాక్టర్ లావణ్య, షీ టీమ్స్ ఏసీపీ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో అభివృద్ధి పనులు

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పొన్నంప్రభాకర్‌గౌడ్

గోషామహల్,ఏప్రిల్ 10ప్రభాతవార్త: మహానగర అభివృద్ధి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాల తోపాటు,ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అనేక అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుంది,అందులోభాగంగానే చుడీబజార్‌లో రామ్ మనోహర్‌లోహియామల్టీపర్పస్ పంక్షన్‌హాల్‌ను అందు బాటులోకి తీసుకువచ్చినట్లు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణాశాఖ,హైదరాబాద్ ఇన్‌చార్జ్ మంత్రి పొన్నంప్రభాకర్‌గౌడ్ అన్నారు. శుక్రవారం చుడీబజార్‌లో నూతనంగా 3కోట్ల92 లక్షల వ్యయంతో చేపట్టిన రామ్‌మనోహర్ లోహియా కమ్యూనిటి మల్టీపర్పస్ పంక్షన్‌హాల్ భవనాన్ని స్థానిక శాసనసభ్యులు టి.రాజాసింగ్,రాజ్యసభ సభ్యులు మందడి అనిల్‌కుమార్‌యాదవ్,మత్స్యశాఖ చైర్మన్ మెట్టుసాయికుమార్,గోల్కొండ జోనల్ కమీషనర్ ముకుందరెడ్డి,మాజీకార్పొరేటర్లు ముఖేష్‌సింగ్, పరమేశ్వరి సింగ్, లాలసింగ్‌లతో కలిసి మంత్రి పొన్నంప్రభాకర్‌గౌడ్ ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గోషామహల్ నియోజక వర్గంలో ప్రతి మహిళా సభ్యురాలు వడ్డిలేని రుణాలు వారికిఅందాలన్నారు.99 రోజుల్లో భాగంగా బేగంబజార్ చేపల మార్కెట్‌ను వినియోగంలోకి తీసుకువచ్చి అర్హులైన వారికి అందచేస్తామన్నారు. ఈపంక్షన్‌హాల్ భవిష్యత్తులో అనేక కార్యక్రమాలకు జరగడానికి వేదిక కావాలన్నారు. రామ్‌మనోహర్ లోహియా మహాబానుబావుడుడఢిల్లి నడిపోడ్డున రామ్ మనోహర్‌లోహియా ఆసుపత్రి ఉందన్నారు.అలాంటి మహానుబావుడి పేరుపెట్టుకోవడం సంతోషదాయకమన్నారు.అందరికి ఉపయోగపడాలన్నారు.ఏమైన సమస్యలు మా దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకుగాను సిద్ధంగా ఉన్నామని స్థానిక శాసనసభ్యులు టి.రాజాసింగ్‌కు సూచించారు.ఒక్కొకరి 6కిల్లో సన్న బియ్యం పంపిణి,,200యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామన్నారు.ఆర్టీసి బస్సులో మహిళలకు ఉచితంగా బస్సులో ప్రయాణంచేస్తున్నట్లు చెప్పారు.స్థానిక శాసనసభ్యులు,రాజ్యసభసభ్యుల నిధుల నుంచి 5లక్షల రూపాయలచొప్పున మంజూరు చేయించి,పంక్షన్‌హాల్‌లో ఎసిలు పెట్టిస్తామన్నారు.పంక్షన్‌హాల్‌ను నిర్వాహకులేకాపాడుకోవాలన్నారు.ప్రజాపాలన వచ్చిన తరువాత నూతన రేషన్‌కార్డుల పంపిణి చేశామన్నారు. గోషామహల్ నియోజకవర్గం బిజెపి శాసనసభ్యులు టి.రాజాసింగ్ మాట్లాడుతూ రాజకీయాలకు అతీతకంగా నియోజకవర్గంలో అభివృద్ధి పను లు చేపట్టడం జరుగుతుందన్నారు.నియోజకవర్గంలోఅభివృద్ధి పనుల కోసం సిఫారస్సు చేసి పంపిస్తే అధికారులు ఎందుకుగా ఆయా పనుల కోసం అంచనాలు వేయడంలేదో చెప్పాలన్నారు.గోషామహల్ నియోజకవర్గం అభి వృద్ధి కోసం హైదరాబాద్‌ఇన్‌చార్జ్ మంత్రి పొన్నంప్రభాకర్ తాను చేసే అభివృ ద్ధి పనులకు వెంటనే మంజూరు అయ్యేవిధంగా చూడాలని,అంతేకాకుండా బేగంబజార్ చేపల మార్కెట్ నిర్మాణం పూరై దాదాపుమూడు,నాలుగు సంవ త్సరాల కావస్తున్నప్పటికి ఎందుకు అర్హులైన వారికి అలాంట్‌మెంట్‌చేయడం లేదని ప్రశ్నించారు.ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ గోషామహల్ నియోజకవర్గం ఇన్‌చార్జ్‌ఆర్వీమహేందర్‌కుమార్,మాదిగబంధుమండలి ప్రతినిధులు సుమన్, డిప్యూటి మున్సిపల్‌కమీషనర్ ఉమాప్రకాష్‌లతోపాటు బిజెపి నాయ కులు రమేష్‌లాల్‌యాదవ్, ఓంప్రకాష్‌బిస్వా, నర్సింహ్మకురుమ ,గణేష్ యాదవ్, కట్టప్పలతోపాటు యుసిడి,జిహెచ్‌ఎంసి,సానిటేషన్ విభాగాల అధికా రులు, సిబ్బంది పాల్గొన్నారు.గోషామహల్ ఎసిపి ఎస్.సుదర్శన్ ఆధ్వర్యంలో ఇన్‌స్పెక్టర్ శ్రావణ్‌కుమార్ పర్యవేక్షణలో ఎస్‌ఐలు లక్ష్మయ్య, అంత్యోధయ, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజు బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఉద్యోగుల హక్కుల కోసం పోరాటం చేస్తాం : ముజీబ్‌హుస్సేనీ

టిఎన్‌జిఓ కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం ముజీబ్‌హుస్సేనీని సన్మానిస్తున్న ఆంధ్రా నుంచి తెలంగాణాకు వచ్చిన తెలంగాణ ఉద్యోగులు..

గన్‌ఫౌండ్రి, ఏప్రిల్ 10(ప్రభాతవార్త): తెలంగాణ ఉద్యోగుల భాద్యతల కోసం నిలబడుతాము..హక్కులకోసం పోరాడుతామని తెలంగాణ నాన్ గజిటెడ్ కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్. ఎంముజీబ్‌హుస్సేనీ అన్నారు.12 సంవత్సరాల క్రితం ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్న సమయంలో ఆంధ్రలో వివిధ విభాగాలలో విధులను నిర్వహిస్తున్న తెలంగాణ ఉద్యోగులైన 49మందిని తీసుకువచ్చారు.ఈ నేపథ్యంలో దాదాపు 12 సంవత్సరాల తరువాతసొంత రాష్ట్రానికి వచ్చిన ఉద్యోగులు శుక్రవారం నాంపల్లిలోని హైదరాబాద్ జిల్లా కార్యాలయంలో కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం.ముజీబ్‌హుస్సేనీ మ ర్యాదపూర్వకంగా కలిసిశాలువ కప్పి,పూలమాల వేసి సన్మానించా రు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణరాష్ట్రంలోని ఉద్యోగుల సమస్యలను పరిష్కారం కోసం కృషి చేయడం జరుగు తుందన్నారు.అంతేకాకుండా హక్కుల కోసం రాజీలేని పోరాటం చేస్తామన్నారు.తెలంగాణ ఉద్యోగులే శ్రేయసే తమప్రధాన ధ్యేయమన్నారు. ఈకార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

గ్రేటర్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయం : కూన శ్రీనివాస్‌గౌడ్

మేడ్చెల్ మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్‌గౌడ్‌ను సత్కరిస్తున్న గణేష్‌నగర్ డివిజన్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్‌పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షులు చింతకుంట వెంకటేష్ యాదవ్, షాకీర్ తదితరులు

కుత్బుల్లాపూర్, ఏప్రిల్10 ప్రభాతవార్త

రాబోయే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ విజయదుంధుభీ మోగిస్తుందని మేడ్చెల్ మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శుక్రవారం గణేష్‌నగర్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షులు చింతకుంట వెంకటేశ్‌యాదవ్ నాయకత్వంలో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు కాంగ్రెస్ మరింత చేరువైందని కాంగ్రెస్ ప్రభుత్వంవచ్చిన తదనంతరం మహిళలకు ఉచిత ఆర్టీసీ సౌకర్యంతోపాటు ఉచితవిద్యుత్, రేషన్‌కార్డుల జారీవంటి అనేకపథకాలను ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి ప్రజల మన్ననలను పొందిందని కూన శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గణేష్‌నగర్ డివిజన్ కాంగ్రెస్ ఇంచార్జి చింతకుంట వెంకటేశ్‌యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీలోని అన్ని విభాగాలతో కలిసికట్టుగా శ్రమించి కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలంగౌడ్‌కు గణేష్‌నగర్ డివిజన్ కాంగ్రెస్‌పార్టీ విజయాన్ని కానుకగా ఇస్తామని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జాకీర్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని మేడ్చెల్ మల్కాజ్‌గిరి జిల్లా ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్‌గౌడ్‌ను ఘనంగా సత్కరించారు.

పవన్ ఖేరాపై అసోం సీఎం వ్యాఖ్యలు దురదృష్టకరం

పాటిగడ్డలో అసోం సీఎం వ్యాఖ్యలపై నిరసన వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు.

బేగంపేట ఏప్రిల్ 10,ప్రభాతవార్త

పవన్ ఖేరా పై అసోం సీఎం వ్యాఖ్యలపై సనత్ నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నేతలు భగ్గుమన్నారు.బేగంపేట పాటిగడ్డ డా.బీఆర్ అంబేద్కర్,డా.జగజ్జీవన్ రామ్ విగ్రహాల వద్ద ధర్నా నిర్వహించి అవమానకర,బెదిరింపు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా డీసీసీ అధ్యక్షుడు దీపక్ జాన్ మాట్లాడుతూ ఏఐసీసీ అధికార ప్రతినిధి పవన్ ఖేరా పై అసోం ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ చేసిన అవమానకర,బెదిరింపు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి ఇలాంటి భాష ఉపయోగించడం చాలా దురదృష్టకరమన్నారు.ఇది ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమన్నారు.సీనియర్ కాంగ్రెస్ నాయకుడు విశాల్ సుధాం మాట్లాడుతూ అసోం సీఎం పవన్ ఖేరా పై చేసిన వ్యాఖ్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.తక్షణమే ఆయన పవన్‌ఖేరాకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమాన్ని వి.చిరంజీవి ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,మహిళా నాయకులు పాల్గొన్నారు.

ప్రతిభను చాటిన ఎస్ఐని అభినందించిన ఏసిపి

కంటోన్మెంట్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:

ప్రెస్ నోట్‌మల్కాజిగిరి జోన్, బేగంపేట డివిజన్ పరిధిలోని మారేడుపల్లి పోలీస్ స్టేషన్‌కు చెందిన ఎస్ఐ నవీన్ మహారాష్ట్ర రాష్ట్రంలోని నాగ్‌పూర్ నగరంలో మార్చి 29 నుండి ఏప్రిల్ 3 వరకు నిర్వహించిన అఖిల భారత పోలీస్ డ్యూటీ మీట్-2025లో విశిష్ట ప్రతిభ కనబరిచి, మెడికోలీగల్ ఓరల్ విభాగంలో స్వర్ణ పతకం, హ్యాండ్లింగ్, లిఫ్టింగ్ ప్యాకింగ్ విభాగంలో కాంస్య పతకాన్ని సాధించారు. ఈ ప్రతిభను గుర్తిస్తూ, బేగంపేట్ ఏసీపీ గోపాలకృష్ణ మూర్తి, మారేడుపల్లి ఇన్‌స్పెక్టర్ వెంకటేష్, ఎస్ఐ నవీన్‌ను అభినందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ఎస్ఐ నవీన్ కృషి, నైపుణ్యం, అంకితభావం పోలీస్ శాఖకు గర్వకారణమని, ఇలాంటి విజయాలు ఇతర సిబ్బందికి స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు.

ఇళ్లల్లో దొంగతనాలకు పాల్పడుతున్న అంతరాష్ట్ర దొంగ అరెస్ట్

రూ.5.20 లక్షల బంగారు ఆభరణాలు స్వాధీనం

మైలార్‌దేవ్‌పల్లి,ఏప్రిల్ 10 ప్రభాతవార్త : మైలార్‌దేవ్‌పల్లిలో దొంగతనాలకు పాల్పడుతున్న అంతరాష్ట్ర దొంగను మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు అరెస్ట్ చేశారు.నింధితుడి వద్ద నుంచి 5.20 లక్షల విలువైన బంగారు ఆభరణాలు,మొబైల్ సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.ఈ కేసుకు సంబంధించిన వివరాలను శుక్రవారం రాజేంద్రనగర్ డిసిపి ఎస్.శ్రీనివాస్ వెల్లడించారు.మైలార్‌దేవ్‌పల్లికి చెందిన సిరంగి బుచ్చయ్య ఈ నెల 5 వ తేదీన తన ఇంట్లోకి గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి బంగారు ఆభరణాలు,మొబైలు సెల్‌ఫోన్లు,నగదును దోచుకెళ్లారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆంధ్రప్రదేశ్,గుంటూరు జిల్లా,చుట్టుగుంట కాలనీకి చెందిన షేక్ షబ్బీర్ (24) వృత్తి రీత్యా మెకానిక్.షేక్ షబ్బీర్ రాత్రి వేళల్లో ఇళ్లల్లో దొంగతనాలకు పాల్పడుతున్నాడు.షేక్ షబ్బీర్‌ను పోలీసులు శుక్రవారం అదుపులోకి తీసుకున్నారు.బుచ్చయ్య ఇంట్లో దొంగతనం చేశానని పోలీసుల విచారణలో షబ్బీర్ ఒప్పుకున్నాడు. నింధితుడు వద్ద నుంచి సుమారు 5.20 లక్షల రూపాయల విలువ గల బంగారు ఆభరణాలు,మొబైల్ సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ కేసును మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ ఆధ్వర్యంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

బేగంపేట కేంద్రంగా రేషన్ బియ్యం దందా

-ద్విచక్రవాహనాలపై సేకరించి పాటిగడ్డ ఆర్అండ్ బి కేంద్రంలో నిల్వ చేస్తున్న వైనం

-స్థానికులు సమాచారం ఇచ్చినా స్పందించని పోలీసులు?

బేగంపేట ఏప్రిల్ 10,ప్రభాతవార్త

బేగంపేట పాటిగడ్డ ఆర్ అండ్ బి నివాసాలే అడ్డాగా అక్రమ రేషన్ బియ్యం దందా సాగుతున్నట్లు అత్యంత విశ్వసనీయ సమాచారం.స్థానికంగా ఉన్న కొందరు కార్డుదారుల నుంచి రేషన్ బియ్యాన్ని అతి తక్కువకు కొనుగోలు చేసి వాటిని అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు తెల్సింది.ఈ ముఠా సభ్యులు ద్విచక్రవాహనాలపై ప్రకాశం నగర్,పాటిగడ్డ,భగవంతాపూర్ తదితర బస్తీల్లో తిరుగుతూ రేషన్ కార్డు దారుల నుంచి తక్కువ మొత్తం చెల్లించి కొనుగోలు చేసి వాటిని తెల్ల గోతాలలో ప్యాక్ చేసి అధిక ధరలకు విక్రయిస్తూ అధిక లాభాలు దండుకుంటున్నారని,అలాగే వివిధ ప్రాంతాల నుంచి సేకరించిన బియ్యాన్ని పాటిగడ్డలోని ఆర్ అండ్ బి క్వార్టర్స్‌లో నిల్వ చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నారని తెల్సింది.అయితే గుట్టుగా సాగుతున్న ఈ వ్యవహారం లో ప్రాంతీయ పార్టీకి చెందిన ఓ వ్యక్తి వ్యాపారికి పోలీసులకు మధ్య వారధిగా వ్యవహరిస్తున్నట్లు తెల్సింది.ఈ విషయాన్ని గమనించిన కొందరు బేగంపేట పోలీసులకు సమాచారం ఇచ్చినప్పటికీ అంటీ ముట్టనట్లుగా వ్యవహరిస్తున్నట్లు సమాచారం.ఈ వ్యవహారానికి సంబంధించిన కొద్ది రోజుల క్రితం స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు ఆర్ అండ్ బి క్వార్టర్స్ వద్దకు చేరుకోగా ప్రాంతీయ పార్టీ నేత రంగంలోకి దిగి వారిని అక్కడి నుంచి వెళ్లిపోయేలా చేసాడన్న ఆరోపణలు ఉన్నాయి.గడచిన నాలుగు ఐదు నెలలుగా ఇక్కడ దందా యదేశ్చగా సాగుతున్నా పోలీసులు పట్టించుకోకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇలాంటి వాటిని అరికట్టాల్సిన పోలీసులే మౌనం పాటించడం ఏంటని స్థానికులు,ప్రజలు ఆక్షేపిస్తున్నారు.ఇప్పటికైనా పోలీసు ఉన్నతాధికారులు రంగంలోకి దిగి ఈ దందాపై స్థానికంగా ఉన్న సీసీ కెమెరాలు పరిశీలించి,పూర్తి స్థాయిలో విచారణ జరిపితే వాస్తవాలు వెలుగు చూసే అవకాశం ఉందని స్థానికులు అభిప్రాయ పడుతున్నారు.

పూర్తి స్థాయి విచారణ చేసి బాధ్యులపై తగిన చర్యలు తీసుకుంటాం : బేగంపేట ఎసిపి గోపాలకృష్ణమూర్తి

బేగంపేట పరిధిలో జరుగుతున్న అక్రమ రేషన్ బియ్యం వ్యవహారం తన దృష్టికి రాలేదని, అయినా ఈ విషయంపై పూర్తి స్థాయి విచారణ చేసి బాధ్యులపై తగిన చర్యలు తీసుకుంటామని బేగంపేట ఏసీపీ గోపాల కృష్ణ మూర్తి అన్నారు.బేగంపేట లో జరుగుతున్న రేషన్ బియ్యం అక్రమ దందా విషయంపై ఏసీపీ వివరణ కోరగా పై విధంగా స్పందించారు.ఈ విషయంలో ఎవరు ఉన్నా వదిలేది లేదని వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని ఏసీపీ తెలియజేసారు.

25న ఫీజుల నియంత్రణ కోసం 'మహా ధర్నా'

సైఫాబాద్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త: ప్రైవేటు పాఠశాలలు విద్యను వ్యాపారంగా మార్చి నిబంధనలకు విరుద్ధంగా చేస్తున్న ఫీజుల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 25న ఇందిరాపార్కు ఎదుట 'మహా ధర్నా' నిర్వహిస్తున్నామని ఆల్ ఇండియా నేషనల్ రక్షా సేన పార్టీ తెలిపింది. ఈ మేరకు శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఈ మహాధర్నాకు సంబంధించిన వాల్ పోస్టర్‌లను పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు తన్నారం నరసింహాయాదవ్ కార్యనిర్వహక అధ్యక్షుడు లింగన్న, ప్రధాన కార్యదర్శి బింగి రాములు ఆవిష్కరించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఫీజుల నియంత్రణ కమిటిని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు ప్రతి ఏడాది ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు 10 నుంచి 70 శాతం వరకు ఫీజులు పెంచడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆనేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజుల పెంపుపై ప్రభుత్వ నియంత్రణ లేకపోవడంతో యాజమాన్యాలు ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. స్కూల్ యాజమాన్యాలు చట్ట ప్రకారం కేవలం ట్యూషన్ ఫీజులు మాత్రమే వసూలు చేయాల్సి ఉండగా డెవలప్‌మెంట్ పేరుతో, ఆనేక పేర్లు చెప్పి దోపిడీ చేస్తున్నాయని వారు ధ్వజమెత్తారు. ఈ ఫీజుల దోపిడీని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ 25న నిర్వహించే మహాధర్నాలో తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు రాజేశం, సాయిరాం, యాదగిరి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న పార్టీ నాయకులు

పంజాగుట్టలో ఆరు స్పా కేంద్రాలపై కేసులు నమోదు

జూబ్లీహిల్స్, ఎప్రిల్ 10, ప్రభాతవార్తః

పంజాగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో నిబంధనలకు విరుద్దంగా కొనసాగుతున్న స్పా సెంటర్లపై పంజాగుట్ట పోలీసులు వరుస దాడులు నిర్వహించారు. రెండు రోజులపాటు నిర్వహించిన దాడుల్లో భాగంగా సోమాజిగూడలోని అమృత మాల్‌లో ఉన్న మార్క్ యూనిసెక్స్ సెలూన్ అండ్ ఫ్యామిలీ స్పాపై దాడి చేశారు. అక్కడ యజమాని, భాగస్వామి, థెరపిస్ట్, కస్టమర్‌ను అదుపులోకి తీసుకున్నారు. నిబంధనలకు విరుద్దంగా స్పా నిర్వహణ సాగుతున్నట్లు గుర్తించి మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. అమీర్‌పేట్‌లోని ఏస్తెటిక్ వెల్‌నెస్ స్పాపై దాడి చేసి రిసెప్షనిస్ట్, థెరపిస్ట్, కస్టమర్‌ను పట్టుకున్నారు. స్పా యజమాని పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. అదే ప్రాంతంలోని క్రిస్టల్ ఫ్యామిలీ సెలూన్‌పై దాడి చేసి యజమాని, థెరపిస్ట్‌ను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. పంజాగుట్టలోని శ్రీ మనీషా ఫ్యామిలీ బ్యూటీ అండ్ ఆయుర్వేద స్పాపై దాడి చేసి రిసెప్షనిస్ట్, ఇద్దరు థెరపిస్టులను అదుపులోకి తీసుకున్నారు. అలాగే పలువురు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. శ్రీనగర్ కాలనీలోని జయ శ్రీ వెల్‌నెస్ స్పాపై దాడి చేసి రిసెప్షనిస్ట్, థెరపిస్ట్‌ను అదుపులోకి తీసుకుని డీవీఆర్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేశారు. అమీర్‌పేట్ ప్రాంతంలోని హెవెన్ స్పాపై దాడి చేసి రిసెప్షనిస్ట్, ముగ్గురు థెరపిస్టులను అదుపులోకి తీసుకున్నారు. మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. దాడుల సందర్భంగా స్పా సెంటర్లలో ప్రొఫెషనల్ థెరపిస్టులు, అర్హత గల వైద్యులు, సీసీటీవీ కెమెరాలు సక్రమంగా లేకపోవడం, కస్టమర్ వివరాల రిజిస్టర్ నిర్వహించకపోవడం తదితర ఉల్లంఘనలను గుర్తించారు. పోలీసుల విధుల్లో అడ్డంకులు కలిగించినందుకు సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేశారు. బీఎన్ఎస్ 221, 223 తో పాటు సీపీ యాక్ట్ 21/76 కింద కేసులు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పంజాగుట్ట పోలీసులు తెలిపారు.

ఆధ్యాత్మిక చింతన పెంచే ఇలాంటి గ్రంథాల అవసరం

గో స్వామి గోపాలకృష్ణ రచించిన గ్రంథాన్ని ఆవిష్కరించిన దృశ్యం

చిక్కడపల్లి ఏప్రిల్ 10 (ప్రభాతవార్త) : నేటి సమాజంలో ఆధ్యాత్మిక చింతన పెంచే ఇలాంటి గ్రంథాల అవసరం ఎంతైనా ఉందని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త పులివర్తి కృష్ణమూర్తి అన్నారు. శుక్రవారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయగానసభలోని గుండవరపు హనుమంతరావు కళావేదికలో గోమాత సేవా ట్రస్ట్ , త్యాగరాయ గానసభల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో శ్రీ గో స్వామి గోపాలకృష్ణ రచించిన"ఈశ్వరుడు నందీశ్వరుడు గ్రంథాన్ని ఘనంగా ఆవిష్కరించారు. గ్రంథంలోని విశేషాలను, ఉపాసన ప్రాముఖ్యతను కృష్ణమూర్తి వివరించారు. రచయిత పడ్డ శ్రమను అభినందించారు.త్యాగరాయ గానసభ అధ్యక్షుడు కళా వి ఎస్ఎ జనార్ధన మూర్తి మాట్లాడుతూ నిత్యం కళలకు, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు వేదికగా ఉంటుందని, ఇలాంటి గ్రంథావిష్కరణలు జరగడం సంతోషకరమని పేర్కొన్నారు. గో స్వామి గోపాలకృష్ణ మాట్లాడుతూ తన రచన వెనుక ఉన్న ఉద్దేశాన్ని వివరిస్తూ, ఈ గ్రంథాన్ని గో రక్షకులు శెనిశెట్టి రాజమోళి గుప్త దంపతుల కు అంకితం చేస్తున్నట్లు ప్రకటించారు. న్యాయవాది ఓగిరా ల రమేష్ అధ్యక్షత వహించగా సభలో వై. రాధాకృష్ణ,బండారుపల్లి రామచంద్ర రావు పాల్గొని ప్రసంగించారు.

బిసిలపై దాడులను అరికట్టాలి: ఆర్.కృష్ణయ్య

హైదరాబాద్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త రాష్ట్రంలో బీసీలపై అగ్రకులాల దౌర్జన్యాలు పెరిగిపోతున్నాయని, వీటిని అరికట్టేందుకు తక్షణమే ప్రభుత్వం ఖీబీసీ రక్షణ చట్టంఖీ తీసుకురావాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఒక లేఖ రాశారు. పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో బీసీ రక్షణ చట్టం తీసుకురావడానికి అక్కడి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, అదే స్ఫూర్తితో తెలంగాణలోనూ తక్షణమే అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు నిర్వహించి చట్టం చేయాలని కృష్ణయ్య కోరారు. వికారాబాద్ జిల్లా నవాబ్ పేట మండలం దాతాపూర్, పులి మామిడి గ్రామాల్లో భూ తగాదాల నెపంతో గొల్ల కురుమలపై రెడ్డి సామాజిక వర్గం వారు దాడులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో మల్లన్న జాతర సందర్భంగా రజకులను ఆలయాల్లోకి రానివ్వకుండా అడ్డుకోవడం దారుణమని మండిపడ్డారు. నల్గొండలో యాదవులపై, కరీంనగర్‌లో నాయి బ్రాహ్మణులపై, నిజామాబాద్‌లో వడ్డెరలపై, గద్వాలలో వాల్మీకులపై దాడులు జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామన్న హామీతో పాటు, ఈ రక్షణ చట్టాన్ని కూడా అమలు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ ఫ్రంట్ చైర్మన్ గుజ్జ కృష్ణ, రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ గౌడ్, కన్వీనర్ మోడీ రాందేవ్ తదితరులు పాల్గొన్నారు.

పెట్రోలు దాడి వివాదం.. ప్రతీకార దాడిలో యువకుడి మృతి

తార్నాక, ఏప్రిల్ 10 ప్రభాతవార్త : పాత కక్షల నేపథ్యంలో ఓ వ్యక్తిపై దాడి చేయగా హాస్పిటల్లో చికిత్స పొందుతూ మృతి చెందిన విషాదకర సంఘటన లాలాగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. గురువారం రాత్రి జరిగిన ఘర్షణ శుక్రవారం ఉదయం విషాదంగా మారింది. వివరాల్లోకి వెళితే.. లాలాపేట్‌కు చెందతిన బాలకృష్ణ (గొల్లబాలు) అనే వ్యక్తి వద్దకు గురువారం రాత్రి సుమారు 10:30 గంటల సమయంలో అతనికి తెలిసిన వారు మన్నే దిలీప్ కుమార్ (32) తన స్నేహితుడు సాయి కుమార్‌తో కలిసి గొల్లబాలు ఇంటికి వెళ్లారు. పాత కక్షల నేపథ్యంలో వారు అతనిని ఇంట్లో నుంచి బయటకు రమ్మని పిలిచి తమకు రూ. 1000 కావాలని అడిగారు. దీంతో నేను మీకి ఎందుకు డబ్బులు ఇవ్వాలని బెదిరించి పంపించాడు. వారు వేసుకున్న పథకం ప్రకారం అతిని బయటకు రమ్మని చెప్పడంతో అతని వచ్చాదు. అకస్మాతుగా వారి వెంట తెచ్చుకున్న పెట్రోలు, కారం పొడి చల్లారు. దీంతో ఈ ఘటనను గమనించిన స్థానికులు వెంటనే దిలీప్ కుమార్, సాయి కుమార్‌లను సముదాయించి అక్కడి నుంచి పంపించారు.ఈ ఘటనపై బాల కృష్ణ డయల్ 100కు ఫోన్ చేయడంతో పోలీసులు అక్కడికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చి ఎలాంటి గొడవలు జరగకుండా అందరినీ పంపించారు. దీంతో విషయం తెలుసుకున్న బాల కృష్ణ కుమారుడు ఫణిందర్ అలియాస్ ఫణి తన తండ్రిపై జరిగిన దాడికి ప్రతీకారంగా తన స్నేహితుడైన రాకేష్‌తో కలిసి దిలీప్ కుమార్ ఇంటికి వెళ్లారు. అతడితో పాటు సాయి కుమార్‌పై కర్రలతో దాడి చేశారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన వారిని కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించారు.చికిత్స పొందుతూ తలకు తీవ్ర గాయాల కారణంగా దిలీప్ కుమార్ శుక్రవారం మృతి చెందాడు. ఈ ఘటనపై ఫణిందర్, రాకేష్‌లపై హత్యా కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నామని ఇన్స్పెక్టర్ టి. అశోక్ తెలి పారు. అలాగే బాల కృష్ణపై పెట్రోలు చల్లిన ఘటనపైనా కేసు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. మృతికి కారణమైన నిందితులు పోలీసుల అదుపులో ఉన్నట్లు తెలిసింది.

ఏషియన్ ఫిలిమ్స్‌లో డబ్బులు కాజేసిన ఉద్యోగి అరెస్ట్

జూబ్లీహిల్స్, ఎప్రిల్ 10, ప్రభాతవార్తః ప్రముక సినీనిర్మాత, సినీ పంపిణీదారు సునీల్‌నారంగ్ కార్యాలయంలో పనిచేస్తూ దాదాపు కోటికిపైగా డబ్బులు కాజేసిన ఉద్యోగిని జూబ్లీహిల్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. జూబ్లీహిల్స్ పోలీసుల కథనం ప్రకారం.. ఏషియన్ ఫిల్మ్స్ అధినేత సునీల్ నారంగ్‌కు చెందిన జూబ్లీహిల్స్ రోడ్ నంబరు 31 లోని కార్యాలయంలో వనస్థలిపురంలో నివసించే విశ్వనాథ్ అనే వ్యక్తి అకౌంటెంట్‌గా పని చేసేవాడు. ఈ క్రమంలో నే బోగస్ ఖాతాలు సృష్టించి యజమానికి తెలియకుండా సరఫరాదారుకు ఇవ్వాల్సిన చెక్కుల మధ్యలో పెట్టి సంతకాలు చేయించాడు. దాదాపు మూడేళ్లపాటు యజమా నికి తెలియకుండా ఇలా దాదాపు కోటి రూపాయల మేర మోసానికి పాల్పడ్డాడు. ఈ విషయాన్ని 2024లో జరిగి న ఆడిటింగ్‌లో గుర్తించారు. దీంతో సునీల్‌నారంగ్ జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా విశ్వనాథ్‌ను పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

సామాజిక అభివృద్ధికి తెలుగు భాషా నైపుణ్యం ఎంతో కీలకం : సుద్దాల అశోక్ తేజ

చిక్కడపల్లి ఏప్రిల్ 10,ప్రభాతవార్త : సమకాలీన భారతదేశంలో ఉపాధి అవకాశాలకు, సామాజిక అభివృద్ధికి తెలుగు భాషా నైపుణ్యం ఎంతో కీలకమని జాతీయ కవి, సినీ గేయ రచయిత డాక్టర్ సుద్దాల అశోక్ తేజ అన్నారు. శుక్రవారం బాగ్ లింగంపల్లి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కళాశాల ఆధ్వర్యంలో తెలుగు భాషా నైపుణ్యం, వృత్తి అభివృద్ధి ఒక అంతర్‌విషయ దృక్పథం అంశంపై నిర్వహించిన జాతీయ సదస్సు జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ సుద్దాల అశోక్ తేజ మాట్లాడుతూ తెలుగు భాషా గొప్పదనాన్ని వివరిస్తూనే, సమాజంలో స్త్రీ పాత్రను "విశ్వచలనానికి మూలం స్త్రీ" అని అభివర్ణించారు. రక్తపంకం నవల ఇతివృత్తాన్ని, జానపద గేయాలు, వచన కవిత్వంలోని అంతరార్థాన్ని విద్యార్థులకు వివరించారు. అట్టడుగు వర్గాలు ఎదుర్కొంటున్న సామాజిక అడ్డంకులను అధిగమించడానికి భాషా పరిజ్ఞానం, గట్టి సంకల్పం అవసరమని పేర్కొన్నారు. కాకా వెంకటస్వామి వంటి నాయకుల పట్టుదల, సి.నారాయణ రెడ్డి సాహిత్య సేవలను ఆయన స్మరించుకున్నారు. ప్రొఫెసర్ క్రిస్టోఫర్ మాట్లాడుతూ ప్రస్తుత ప్రపంచీకరణ యుగంలో ఒకటి కంటే ఎక్కువ భాషలపై పట్టు సాధించడం అత్యంత ఆవశ్యకమని పేర్కొన్నారు. భాషా నైపుణ్యం కేవలం సమాచార మార్పిడికే కాకుండా, మెరుగైన ఉపాధి అవకాశాలకు, సామాజిక అభివృద్ధికి కీలక మార్గమని ఆయన స్పష్టం చేశారు. అనంతపురం శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ జి.బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ బహుళ భాషా ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో డాక్టర్ అంబేద్కర్ విద్యాసంస్థల సీఈఓ ప్రొఫెసర్ లింబాద్రి, ప్రొఫెసర్ యాదగిరి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మట్ట శేఖర్, ముదిగొండ భవాని, కె.కవిత పాల్గొనగా ఈ సదస్సులో వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన సుమారు 50 మంది పరిశోధకులు తమ పత్రాలను సమర్పించారు. అధ్యాపకులు, విద్యార్థుల భాగస్వామ్యంతో విజయవంతంగా ముగిసింది.

బాగ్ లింగంపల్లి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కళాశాల ఆధ్వర్యంలో జరిగిన జాతీయ సదస్సులో జాతీయ కవి డాక్టర్ సుద్దాల అశోక్ తేజ పాల్గొన్న దృశ్యం

డిసిసి పదవులు పొందిన నాయకులకు ఆత్మీయ సన్మానం

సంజీవరెడ్డి నగర్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:

సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కమిటీలో కొత్తగా డీసీసీ పదవులు పొందిన నాయకులకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం ఆత్మీయ సన్మానం నిర్వహించారు. సనత్ నగర్ నియోజకవర్గం బీ బ్లాక్‌కు చెందిన హన్మంత్ రావు వైస్ ప్రెసిడెంట్‌గా, జనరల్ సెక్రటరీలుగా శ్రీకాంత్ గౌడ్, ఎస్ఎస్ రావు, రాజు యాదవ్, సెక్రటరీలుగా ఖమర్ హమీద్, రోహిత్ ఆనంద్, రజినీకాంత్, సాయి గౌడ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా పద్మా రాణి, వినోద్ సింగ్, స్పోక్స్‌పర్సన్‌గా ప్రతాప్ నాయక్ నియమితులయ్యారు.ఈ సందర్భంగా బ్లాక్ నాయకులు ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించి, పార్టీకి అంకితభావంతో పనిచేసిన నాయకులను అభినందిస్తూ వారి సేవలను కొనియాడారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని, కొత్త బాధ్యతలు స్వీకరించిన వారికి శుభాకాంక్షలు తెలిపారు.పదవులు పొందిన నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ మార్గదర్శకత్వం, ప్రోత్సాహంతోనే తమకు ఈ అవకాశాలు లభించాయని తెలిపారు. ఆమె నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. క్షేత్ర స్థాయిలో పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు చేరవేయడంలో డాక్టర్ కోట నీలిమ కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. భవిష్యత్తులో పార్టీ అభివృద్ధి కోసం మరింత కృషి చేస్తామని, ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండి పని చేస్తామని హామీ ఇచ్చారు.డాక్టర్ కోట నీలిమ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసి, ప్రజల విశ్వాసాన్ని గెలుచుకునేందుకు కట్టుబడి పనిచేస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కోట నీలిమ, సికింద్రాబాద్ డీసీసీ అధ్యక్షుడు దీపక్ జాన్‌కు, తమకు సన్మానం చేసిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

వసూళ్లకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిసిపికి ఫిర్యాదు

డీసీపీ వినతిపత్రం సమర్పిస్తున్న అసోసియేషన్ సభ్యులు

సికింద్రాబాద్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:

మీడియా,కుల సంఘాల పేరుతో నిర్మాణదారులపై కొంతమంది బెదిరింపులకు పాల్పడుతున్నారని సికింద్రాబాద్ భవన నిర్మాణదారుల అసోసియేషన్ సభ్యులు సికింద్రాబాద్ జోన్ డీసీపీ రక్షిత కృష్ణమూర్తి, అడిషనల్ డీసీపీ నర్సలకు చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం వినతి పత్రం సమర్పించారు. కొంతమంది మీడియా, కుల సంఘాల పేర్లు చెప్పి బలవంతపు వసూల్‌లు చేస్తున్నారని, తమ కార్యాలయాలకు రావాలని భవన నిర్మాణదారులపై వత్తిడి తెస్తున్నారని అసోసియేషన్ అధ్యక్షుడు శ్యాంసుందర్ ఆధ్వర్యంలో నేతలు పిర్యాదు చేవారు. బెదిరింపులకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. మీడియా పేరుతో వేధింపులకు పాల్పడుతున్న వ్యక్తులపై సమగ్ర విచారణ జరిపిస్తామని తెలిపారు. దర్యాప్తు అనంతరం బాధ్యులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు అసోసియేషన్ సభ్యులు తెలిపారు.

డిమాండ్లు సాధన కోసం విద్యుత్ ఆర్టిజన్లు ధర్నా

ధర్నాలో పాల్గొన్న చార్మినార్ డివిజన్ పరిధిలోని ఆర్టిసన్లు,కార్మికులు

చార్మినార్,ఏప్రిల్ 10 ప్రభాతవార్త :

విద్యుత్ ఆర్టిసన్,అన్‌మ్యాన్డ్,పీస్ రేటు కార్మికుల సమస్యల సాధన కోసం రెండవ రోజు టిజిఎస్‌పిడిసిఎల్ చార్మినార్ డివిజినల్ కార్యాలయం వద్ద తెలంగాణ విద్యుత్ ఆర్టిసన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటి ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్టిసన్లు ధర్నా నిర్వహించారు.చార్మినార్ డివిజన్ పరిధిలో పని చేస్తున్న ఆర్టిసన్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.విద్యా అర్హతలు ఆధారంగా ఆర్టిసన్ ఉద్యోగుల కన్వర్షన్ చేయాలని,ఆర్టిసన్లకు ఎపిఎస్‌ఈబి సర్వీస్ రూల్స్ అమలు చేయాలని,టిజిఎన్‌పిడిసిఎల్,టిజిఎస్‌పిడిసిఎల్‌లలో అన్‌మ్యాన్డ్ వర్కర్లను ఆర్టిజన్లుగా విలీనం చేయాలని,విద్యుత్ సంస్థలలో పని చేస్తున్న పీస్ రేట్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని,2026 పిఆర్‌సి వేతన సవరణ చేయాలని ధర్నాలో పాల్గొన్న ఆర్టిసన్లు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జెఏసి చార్మినార్ డివిజన్ అధ్యక్షులు మహ్మద్ యూసుఫ్, వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్,కార్యదర్శి మహ్మద్ వహీద్, ప్రతినిధులు రాము,శేఖర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

అన్నా హజారేతో అరుణ్‌కుమార్ భేటి



అన్నా హజారేను కలిసిన డాక్టర్ ర్యాగా అరుణ్‌కుమార్

సైఫాబాద్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త: ప్రముఖ సామాజిక కార్యకర్త అన్నా హజారేను శుక్రవారం పుణేలో జాతీయ బిసి సంక్షేమ సంఘం కార్యనిర్వాహక అధ్యక్షుడు డాక్టర్ ర్యాగా అరుణ్‌కుమార్ ప్రతినిధి బృందం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా ఇరువురు తెలంగాణ రాష్ట్రంలో జరిగిన పలు అంశాలపై చర్చించారు. అరుణ్‌కుమార్ మాట్లాడుతూ కుమ్మెర గ్రామంలో పసి కందు హత్యపై సిబిఐచే న్యాయ విచారణ జరిపించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగిందన్నారు. అలాగే రాష్ట్రంలో భూదాన్ భూముల దోపిడీని అరికట్టాలని, కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టులో జరిగిన అవినీతి ఆరోపణలు, సాంకేతిక సమస్యలు, మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలలో పగుళ్లు, వంటి సమస్యలపై ఆయన అన్నా హజారేకు వివరించారు.

భారత ఉక్కుమనిషి సర్దార్ వల్లభభాయ్ పటేల్

చిక్కడపల్లి ఏప్రిల్ 10 (ప్రభాతవార్త) : భారత ఉక్కుమనిషి సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంతి కార్యక్రమం భారత్ భారతి సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సంస్థ వర్కింగ్ ప్రెసిడెంట్ వినయ్ పత్రాలే నేతృత్వం వహించి ప్రసంగించారు. దేశ సమగ్రత, ఐక్యత కోసం సర్దార్ పటేల్ చేసిన కృషి అనన్య సామాన్యమని, ఆయన ఆశయాలను భావి తరాలకు అందించడమే ఈ వేడుకల ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని ఏడాది పొడవునా నిర్వహించాల్సిన కార్యక్రమాలపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించి, ప్రణాళికలు సిద్ధం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రముఖులు సంజయ్ గణాటె , సిఎస్ చవాన్, జస్మత్ పటేల్, భారత్ భారతి వినయ్, విజయ్ సురానా, డాక్టర్ అరుణ, ఆలే భద్కర్, విరేందర్ గౌడ్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. భారత ఐక్యతకు పటేల్ అందించిన సేవలను స్మరించుకుంటూ, రాబోయే వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించాలని వారు నిర్ణయించారు.

డ్రైవింగ్ చేస్తూ సెల్ ఫోన్ వాడకంపై ప్రత్యేక తనిఖీలు..

కార్వాన్ ఏప్రిల్10,ప్రభాతవార్త డ్రైవింగ్ చేస్తూ సెల్ ఫోన్ వాడకంపై హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక తనిఖీలు చేస్తూ వారం రోజుల్లో6,046 కేసులు నమోదు చేసినట్టుగ్గా హైదరాబాద్ నగర ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ డి.జోయల్ డేవిస్ ఐపీఎస్ ఒ ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ..వాహనాలు నడిపేటప్పుడు సెల్ ఫోన్ ఉపయోగించడం వల్ల జరుగుతున్న ప్రమాదాలను అరికట్టడానికి,రహదారి భద్రతను మెరుగుపరచడానికి హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు 3వ తేదీ నుండి 9వ తేదీ వరకు ప్రత్యేక తనిఖీలు నిర్వహించగా తనిఖీలలో డ్రైవింగ్ చేస్తూ సెల్ ఫోన్ వాడుతున్న 6,046 మంది నిబంధనలను ఉల్లంఘించినట్లు గుర్తించి,వారిపై కేసులు నమోదు చేశారన్నారు. వీరిలో ద్విచక్ర వాహనదారులు 5,810 మంది,ఆటో,త్రీ వీలర్ డ్రైవర్లు 51 మంది,కార్లు,ఇతర వాహనదారులు 185 మందిపై కేసులు నమోదు చేశారన్నారు.ఒక్క క్షణం పాటు దృష్టి మళ్లినా,అది వాహనదారుడితో పాటు ఇతర ప్రయాణీకులు, పాదచారుల ప్రాణాలకు ముప్పు కలిగిస్తుందని, నిబంధనలు ఉల్లంఘించిన వారందరిపై చార్జ్‌షీట్లు దాఖలు చేసి,గౌరవ న్యాయస్థానం ముందు హాజరుపరుస్తామని,చట్టప్రకారం జరిమానాలు విధిస్తామని వారు తెలిపారు.ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను ఖచ్చితంగా పాటించాలని,డ్రైవింగ్ సమయంలో సెల్ ఫోన్లకు దూరంగా ఉండి తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కాపాడాలని జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ డి.జోయల్ డేవిస్ వాహన దారులను కోరారు.

గంజాయి సేవిస్తున్న 14 మందిపై కేసు నమోదు

జూబ్లీహిల్స్, ఎప్రిల్ 10, ప్రభాతవార్తః

వేర్వేరు కేసుల్లో గంజాయి సేవిస్తున్న 14 మందిపై బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఇందులో నలుగురు రౌడీషీటర్లు సైతం ఉన్నారు. బంజారాహిల్స్ ఇన్‌స్పెక్టర్ ఎస్. సుహాసన్ కథనం ప్రకారం.. బంజారాహిల్స్ రోడ్ నంబరు 12 శ్రీరాంనగర్‌లో గురువారం రాత్రి పలువురు గంజాయి సేవిస్తున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు దాడి చేశారు. ఈ సంఘటనలో బంజారాహిల్స్ ఠాణా పరిధిలో రౌడీషీటర్లుగా ఉన్న వంశీ, సాయికుమార్, సయ్యద్ మాజిద్, విజయ్‌కుమార్‌లతోపాటు కూకట్‌పల్లికి చెందిన రోహిత్ కుమార్ పెంట(24), బోరబండకు చెందిన హరీష్‌గౌడ్(31), సుబ్రమణ్యం(26), సాయికుమార్(23), కుత్బుల్లాపూర్‌కు చెందిన ఆదిత్యకుమార్(21), సూర్య దేవరకొండ(19), బాచుపల్లికి చెందిన సూర్యతేజ(21), మల్లంపేటకు చెందిన మణికంఠ(23), బాల నగర్‌కు చెందిన నవీన్‌కుమార్(22) ఉన్నారు. వీరందరిని అదుపులోకి తీసుకొని వైద్య పరీక్షల నిమత్తం తరలించారు. మరో సంఘటనలో అన్నపూర్ణ స్టూడియో ముందు ఉన్న నిర్జన ప్రాంతంలో గంజాయి సేవిస్తున్న వంశీని అరెస్ట్ చేశారు. అతని వద్ద నుంచి 10 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

సెల్‌ఫోన్ దోపిడికి పాల్పడిన ముఠాలో ఇద్దరి అరెస్ట్

జూబ్లీహిల్స్, ఎప్రిల్ 10, ప్రభాతవార్తః జూబ్లీహిల్స్‌లో తెల్లవారుజామున దోపిడికి పాల్పడి సెల్‌ఫోన్ లాక్కెళ్లిన ముఠాలో ఇద్దరిని జూబ్లీహిల్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. జూబ్లీహిల్స్ పోలీసుల కథనం ప్రకారం.. జొమాటలో పనిచేసే ఒక యువకుడు గురువారం తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో జూబ్లీహిల్స్‌లో వెళ్తున్నాడు. అదే సమయంలో బుధవారం అర్థరాత్రి దాటే వరకు ఒక యువ నాయకుడి జన్మదిన వేడుకల్లో డీజే ప్లే చేసిన పవన్, ప్రతీక్ రెడ్డిలతోపాటు మరో ముగ్గురు మద్యం సేవించి వాహనాలపై వెళ్తున్నారు. జొమాటో యువకుడిని అకారణంగా తిట్టడంతో అతను ప్రశ్నించాడు. మద్యం మత్తులో ఉన్న వారు అతనిపై దాడి చేసి అతని సెల్‌ఫోన్‌ను లాక్కొని పరారయ్యారు. జరిగిన సంఘటనపై జొమాటో బాయ్ జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా పవన్, ప్రతీక్‌రెడ్డిలను పోలీసులు అరెస్ట్ చేశారు. మిగిలిన ముగ్గురు పరారీలో ఉన్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

అంగన్‌వాడి టీచర్ల సమస్యలు పరిష్కరించేందుకు కృషి

అంగన్‌వాడి టీచర్లకు సెల్‌ఫోన్లు అందచేస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

ముషీరాబాద్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త: ముషీరాబాద్, అంగన్‌వాడి టీచర్ల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, పరిష్కరించేందుకు కృషి చేస్తానని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ హామీ ఇచ్చారు. శుక్రవారం కవాడిగూడ డివిజన్ బండమైసమ్మ నగర్ కమ్యూనిటీహాల్‌లో అంగన్‌వాడి టీచర్లకు సెల్‌ఫోన్లను అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పిల్లలను అంగన్వాడిలో చేర్పించి, వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని సూచించారు. అంగన్‌వాడి కేంద్రంలో చిన్నపిల్లలకు గుడ్లు, బాలామృతం, పౌష్టికాహారం అందచేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువనేత ముఠా జైసింహ, బీఆర్ఎస్ నాయకులు వల్లాల శ్యాంయాదవ్, సాయికృష్ణ, వల్లాల శ్రీనివాస్‌యాదవ్, ప్రభాకర్, రాజశేఖర్‌గౌడ్, రమణ, నరేష్, సంతోష్, అంగన్‌వాడి టీచర్లు పాల్గొన్నారు.

భవిష్యత్తులో ఏ ఎన్నికలు జరిగినా కాంగ్రెస్‌దే విజయం

-మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్

టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్‌కుమార్‌యాదవ్‌ను సత్కరిస్తున్న దేవీ వరప్రసాద్

ముషీరాబాద్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త: భవిష్యత్తులో ఏ ఎన్నికలు జరిగినా విజయం సాధించేది కాంగ్రెస్ పార్టీనే అని మాజీ ఎంపీ, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.అంజన్ కుమార్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం నూతనంగా నియమితులైన కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ జిల్లా కార్యదర్శి దేవీ వరప్రసాద్, అంజన్‌కుమార్ యాదవ్‌ను కలసి, పూలబొకే, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా అంజన్‌కుమార్ మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో కాంగ్రెస్ పార్టీపై ప్రజాదరణ రోజు రోజుకు పెరుగుతోందని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్‌లపై ప్రజలకు నమ్మకం పోయిందని, రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికలలో నగర ప్రజలు వారికి గుణపాఠం చెబుతారని స్పష్టం చేశారు.

గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలు : ఎమ్మెల్యే శ్రీగణేష్



తిరుమలగిరిలో గ్రంథాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్ తదితరులు

కంటోన్మెంట్,ఏప్రిల్ 10 ప్రభాతవార్త: గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలని, ఉద్యోగ అన్వేషణలో ఉన్న నిరుద్యోగ యువతీ, యువకులకు గ్రంథాలయాలు ఎంతో ఉపయోగపడుతాయని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ తెలిపారు. శుక్రవారం 7వ వార్డు తిరుమలగిరిలో రూ.1.50 కోట్ల వ్యయంతో రాష్ట్ర ప్రభుత్వ నిధులతో నిర్మించిన నూతన గ్రంథాలయ భవనాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి విద్యా,ఉద్యోగాలకు పెద్ద పీట వేస్తున్నారన్నారు. విద్యార్థులకు అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు నామినేటేడ్ మేంబర్ బానుక నర్మాద ,రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ రియాజ్, జిల్లా చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి సురేశ్ బాబు, ఇంజనీర్ రామ్ కుమార్, సీనియర్ కాంగ్రెస్ నేతలు మురళీ ముదిరాజ్,నాగినేని సరిత,వైష్ణవి యాదవ్,సంతోష్ యాదవ్,గణేష్ దేవాలయం చైర్మన్ ప్రభాకర్ యాదవ్ పాల్గొన్నారు.

గొడవలు సృష్టించే వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి : మన్నె క్రిషాంక్

మారేడ్‌పల్లి సిఐకి వినతిపత్రం అందజేస్తున్న బిఆర్ఎస్ నేత మన్నె క్రిషాంక్ తదితరులు

కంటోన్మెంట్,ఏప్రిల్ 10 ప్రభాతవార్త: వాల్మీకి నగర్‌లో ప్రతిష్టించిన అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించిన వారిపై,అదే విధంగా దీంతో రెండు వర్గాల మధ్య గొడవలు సృష్టిస్తూ రెచ్చగొట్టే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ ప్రతినిధి,సోషల్ మీడియా కన్వీనర్ మన్నెక్రిషాంక్ శుక్రవారం మారేడ్‌పల్లి ఇన్‌స్పెక్టర్ సోముల వెంకటేష్‌కు వినతిపత్రం అందజేశారు. కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న కంటోన్మెంట్‌లో అనేక చోట్ల అంబేద్కర్ విగ్రహాలు నెలకొల్పినా అక్కడ ఎలాంటి గొడవలు జరగలేదన్నారు. అనుమతుల పేర్లతో బోర్డు ఇంజనీర్లు అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించం సరైంది కాదన్నారు. జాతీయ నాయకుల విగ్రహాలను ఎక్కడ ఏర్పాటు చేసిన అంక్షలు లేవన్నారు. స్థానిక ఎమ్మెల్యే శ్రీగణేష్ అనుమతి తీసుకొనే అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే రెండు గ్రూప్‌ల మధ్య చిచ్చుపెట్టి అంబేద్కర్ మహనీయుని విగ్రహాన్ని తొలగించడం సరైంది కాదన్నారు. ఇలాంటి చిల్లర రాజకీయాలు చేయవద్దన్నారు.

గాజులరామారం సర్కిల్‌లో పారిశ్రామిక ప్రాంతాల పరిశీలన

- పారిశుద్ధ్యం, పన్నులపై అధికారుల దృష్టి

స్థానికులతో మాట్లాడుతున్న అధికారులు

జీడిమెట్ల, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

గాజులరామారం సర్కిల్ పరిధిలోని టీఎస్ ఐఐసి పారిశ్రామిక పరిశ్రమలకు సంబంధించిన పరిస్థితులపై డిప్యూటీ కమిషనర్ శ్రీపాద రామేశ్వర్, కమిషనర్ శ్రీవాణి, ఇతర అధికారులు శుక్రవారం క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలన నిర్వహించారు.ఈ సందర్భంగా పారిశుధ్య నిర్వహణ, ఆస్తి పన్నుల స్వీకరణ అంశాలపై అధికారులతో కలిసి ప్రత్యక్షంగా పరిశీలించి, ఎటువంటి ఆలస్యం లేదా నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా సిబ్బందికి స్పష్టమైన సూచనలు ఇచ్చారు. రహదారులపై ఉన్న చెత్త చెదారాలను వెంటనే తొలగించాలని, భవిష్యత్తులో ఆ ప్రాంతాల్లో చెత్త వేయకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఫీల్డ్ సిబ్బందిని ఆదేశించారు.అలాగే ఎవరైనా చెత్త వేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకో వడంతో పాటు జరిమానాలు విధిస్తామని అధికారులు హెచ్చరిం చారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ శ్రీపాద రామేశ్వర్, కమిషనర్ శ్రీవాణి, సి.ఎం.సి నిఖిల్ రెడ్డి, సి.ఎం.సి అధికారులు, పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహాన్ని తిరిగి ప్రతిష్టించకపోతే కేసులు తప్పవు : బక్కి వెంకటయ్య

కంటోన్మెంట్ అంబేద్కర్ నగర్‌లో తొలగించిన అంబేద్కర్ విగ్రహ స్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, దళిత సంఘాల నేతలు

కంటోన్మెంట్,ఏప్రిల్ 10 ప్రభాతవార్త: కంటోన్మెంట్ 5వ వార్డు వాల్మీకి నగర్ కమ్యూనిటీ హాల్ వద్ద ఈ నెల 8వ తేదీన ప్రతిష్టించిన అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించిన కంటోన్మెంట్ బోర్డు అధికారులు తిరిగి యధా విధిగా ప్రతిష్టించకపోతే వారిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేస్తామని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య హెచ్చరించారు. శుక్రవారం వాల్మీకి నగర్‌లో ప్రతిష్టించిన అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించి దిమ్మెను కూల్చివేసిన ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ మేధావి,భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించడంతో సమాజాన్ని అవమానపర్చే విధంగా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నెల 13వ తేదీ లోపల అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్టించాలని, లేని పక్షంలో సంబంధిత అధికారులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టాల్సివస్తుందని ఆయన మల్కాజిగిరి డిసిపి శ్రీధర్, కంటోన్మెంట్ బోర్డు ఛీఫ్ ఇంజనీర్ ఫనికుమార్‌లను ఫోన్‌లో హెచ్చరించారు. దీంతో వారు స్పందించి రాకపోకలకు అంతరాయం కలుగకుండా ఇంతకు ముందు ప్రతిష్టించిన గద్దె 1,2 అడుగులు వదలి ఏర్పాటు చేసుకోవాలని అధికారులు ఫోన్‌లో తెలిపారు. ఏప్రిల్ నెల అంటేనే మహనీయుల పండుగని తెలిపారు. ఈ నెలలోనే అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించి, గద్దెను కూల్చివేయడంతో అంబేద్కర్‌కు జరిగిన అవమానంగా బావి స్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ అధ్యక్షులు చెన్నయ్య, ఎమ్మార్పీఎస్‌నేతలు రాజలింగం, ఇటుక శ్రీ కిషన్ మాదిగ,రొట్టెల సునీల్ మాదిగ, సీనియర్ జర్నలిస్టు ఆస శ్రీరాములు, దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన, కంటోన్మెంట్ దళిత సంఘాల నేతలు సంకి రవిందర్, ఏ.కుమార్,పెంట శ్రీహరి, మహేశ్, సంతోష్, రవి, శారధ, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉంటా : మాజీ కార్పొరేటర్

సిసి రోడ్డు ప్రారంభోత్సవంలో జితేందర్‌నాథ్

అల్వాల్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త: ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి ఉంటుందని మచ్చ బొల్లారం మాజీ కార్పొరేటర్ జితేందర్‌నాథ్ పేర్కొన్నారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని బ్లూబర్డ్స్ కాలనీలో 18లక్షలు వ్యయంతో ఏర్పాటు చేయనున్న సిసి రోడ్డు పనులను మాజీ కార్పొరేటర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు సురేందర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, వెంకటేష్, ఆనంద్, దిడ్ల స్వామి పాల్గొన్నారు.

వివాదాస్పద స్థలాన్ని పరిశీలించిన హైడ్రా అధికారులు

అధికారులుతో మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి

అల్వాల్, ఏప్రిలల్ 10 ప్రభాతవార్త:

దేవుని అల్వాల్‌లోని వివాదాస్పద స్థలాన్ని హైడ్రా అధికారులు శుక్రవారం పరిశీలించారు. గ్రామ కంఠానికి చెందిన స్థలంలో గతంలో ఫైర్ స్టేషన్ ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. సుమారు 11 వందలు గజాలు స్థలంలో కొద్ది రోజులు పాటు అగ్నిమాపక విభాగానికి చెందిన వాహనాలు పార్క్ చేయడం జరిగింది. అనంతరం వివాదం న్యాయ స్థానం పరిధిలోకి వెళ్ళడంతో ఫైర్ స్టేషన్ ఏర్పాటుకు సంబంధించిన విషయం అటకెక్కింది. ఇటీవల మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఫైర్ స్టేషన్ ఏర్పాటుకు సంబంధించిన అంశాన్ని ప్రభుత్వ పెద్దలు, ఉన్నతాధికారులు దృష్టికి తేవడంతో పాటుగా అసెంబ్లీలో ప్రస్తావించారు. జిల్లా కలెక్టర్, హైడ్రా కమీషనర్లను స్వయంగా కలిసి పరిస్థితిని వివరించారు. ఈ నేపధ్యంలో హైడ్రాకు చెందిన బృందం స్థల పరిశీలనకు వచ్చారు. అల్వాల్ మాజీ కార్పొరేటర్ శాంత్రి శ్రీనివాస్ రెడ్డి అధికారులను కలిసి స్థానిక పరిస్థితులను వివరించారు. ఫైర్ స్టేషన్ ఏర్పాటు స్థానికంగా అత్యవసరమని ఆమె పేర్కొన్నారు.

జర్నలిస్టు కాలనీలో సమస్యలపై శంకారావం

కాలనీవాసులతో మాట్లాడుతున్న మన్నె గోవర్ధన్‌రెడ్డి.

జూబ్లీహిల్స్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త: సమస్యలపై సమరంలో భాగంగా ఫిల్మ్‌నగర్ డివిజన్ జర్నలిస్ట్ కాలనీలో శుక్రవారం బీఆర్ఎస్ ఖైరతాబాద్ నియోజకవర్గ ఇంచార్జి మన్నె గోవర్ధన్‌రెడ్డి పర్యటించారు. గత కొద్ది కాలంగా వీధిదీపాలు పనిచేయడం లేదని కాలనీవాసులు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. దీంతో అక్కడికి వెళ్లిన ఆయనకు కాలనీవాసులు తమ సమస్యలను తెలిపారు. గత మూడు నెలలుగా వీధి దీపాలు పనిచేయడం లేదని ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. అలాగే సానిటేషన్ సిబ్బంది పారిశుద్ధ్యంపై పట్టించుకోవడం లేదని, దీంతో రోడ్ల మీద ఎక్కడ చెత్త అక్కడే పేరుకు పోతుందన్నారు. డ్రైనేజి శుభ్రం చేయడంలేదని ఫలితంగా మురుగు వాసనతోపాటు దోమలు రాజ్యమేలుతున్నాయన్నారు. ఈ మేరకు మన్నె గోవర్ధన్‌రెడ్డి వీధిదీపాల జూబ్లీహిల్స్ ఇంచార్జ్ అనిల్‌తో, ఎస్ఎఫ్ఏ అనుదీప్‌తో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. జీహెచ్ఎంసీ డీఈ హరీరామ్‌తో ఫోన్లో మా ట్లాడి తక్షణమే డిసిల్టేషన్ చేయాలనీ కోరారు. ఈ కార్యక్ర మంలో నేతలు నరసింహ ముదిరాజ్, ఫిల్మ్‌నగర్ యూవ నాయకుడు వెంకీ ముదిరాజ్, శ్రీకాంత్, సైదులు, మల్లేష్, కాలనీవాసులు కందుల రమేష్, ఏఎస్ చౌదరి, గౌతమ్ పాల్గొన్నారు.

వాల్మీకి నగర్‌లో అంబేద్కర్ విగ్రహాన్ని పున: ప్రతిష్టించాలి

వాల్మీకి నగర్‌లో ఆందోళన చేస్తున్న దళిత సంఘాల నేతలు

కంటోన్మెంట్,ఏప్రిల్ 10 ప్రభాతవార్త: కంటోన్మెంట్ 5వ వార్డు వాల్మీకి నగర్ కమ్యూనిటీ హాల్ వద్ద మూడు రోజుల క్రితం ప్రతిష్టించిన విగ్రహాన్ని అర్ధరాత్రి వేల తొలగించిన కంటోన్మెంట్ బోర్డు ఇంజనీర్లపై, పోలీసులపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టాలని ఎస్సీ,ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్, ఖనిజాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ మన్నెక్రిషాంక్‌లు హెచ్చరించారు. శుక్రవారం వాల్మీకి నగర్‌లో అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించిన స్థలం వద్ద దళిత సంఘాలు నిర్వహించిన నిరసనలో వారు పాల్గొని సంఘీ భావం తెలిపారు. ప్రపంచ మేధావి అంబేద్కర్ విగ్రహం తొలగించడం సరైంది కాదన్నారు. దళిత వ్యతిరేకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వికాస్ మంచ్ ప్రధాన కార్యదర్శి సంకి రవిందర్, దళిత సంఘాల నేతలు పి.శంకర్, శ్రీరాములు, పులి కల్పన, ఏ.ఎల్. ఆనంద్, పి.కిరణ్, పెంట శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

నూతన టెండర్లు ఆహ్వానించేలా చూడండి

బేగంపేట ఏప్రిల్ 10,ప్రభాతవార్త

బేగంపేట శ్యాంలాల్ బిల్డింగ్ ధనాలగుట్ట మహాపరినిర్వాణ (శ్మశాన వాటిక) నిర్వహణ కు నూతనంగా టెండర్లు పిలిచేలా అధికారులకు సూచించాలని కూకట్‌పల్లి నియో జకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ కు ప్రకా శంనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గౌరపల్లి రమే ష్ విజ్ఞప్తి చేసారు.గత ప్రభుత్వ హయాంలో శ్మశాన వాటి న మెయింటినెన్స్‌కోసం పిలిచిన టెండర్ల గడువు ముగి యడంతో అప్పటి నుంచి నిర్వహణను జీహెచ్ఎంసీ అధి కారులు చూస్తున్నారని,అయితే శ్మశాన వాటికలో ఉన్న మొక్కలకు తగినంత నీరు లేక ఎండిపోతున్నాయని, పచ్చిక వాడిపోతుందని,కొన్ని లైట్లు వెలగడం లేదని, దీంతో శ్మశాన వాటిక అసాంఘిక కార్యకలాపాలకు అడ్డా గా మారిందని గౌరపల్లి రమేష్ బండి రమేష్ కు వివ రించారు.స్పందించిన బండి వెంటనే సమస్యను మల్కాజ్ గిరి జోనల్ కమీషనర్ సంచిత్ గంగ్వార్,బోయిన్‌పల్లి డిప్యూటీ కమీషనర్ దాకునాయక్‌కు వివరించారు.వెంటనే నూతన టెండర్లను ఆహ్వానించి శ్మశాన వాటికకు పూర్వ వైభవం అందించాలని సూచించారు.బండిని కల్సి న వారి లో దర్గ కరుణాకర్ మాదిగ,ఎరుకల సురేష్,చినబాబు, నాగేష్ గౌడ్,శాంతికుమార్ తదితరులు ఉన్నారు.

తెలంగాణ గ్యాస్ డెలివరీ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ కార్యనిర్వాహక అధ్యక్షులుగా సత్యనారాయణ



నియామక పత్రం అందుకుంటున్న సత్యనారాయణ

చాంద్రాయణగుట్ట, ఏప్రిల్ 10, ప్రభాతవార్త : తెలంగాణ కుకింగ్ గ్యాస్ డెలివరీ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ కార్యనిర్వాహక అధ్యక్షులుగా సుల్తాన్‌షాహి నివాసి గడ్డం సత్యనారాయణ నియమితులైయ్యారు. శుక్రవారం జరిగిన యూనియన్ సమావేశంలో ఆ యూనియన్ అధ్యక్షులు ఎన్. శ్రీనివాస్‌గౌడ్ నియమాక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ గ్యాస్ ఏజెన్సీలో గత 25 ఏళ్లుగా పనిచేసిన అనుభవంతో డెలివరీ బాయ్స్ హక్కుల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. ముఖ్యంగా ఒక డెలివరీ బాయ్‌కి జీతాలు లేవన్నారు. ఇచ్చే కమిషన్ చాలా తక్కువగా ఉందనీ, కేంద్ర ప్రభుత్వం నుండి ప్రతి సిలిండర్‌కు రూ.75 కమిషన్ ఇస్తుండగా స్థానిక డీలర్లు మాత్రం రూ.12, రూ.10 మాత్రమే ఇస్తూ మిగిలిన సొమ్మును నొక్కేస్తున్నారన్నారు. గతంలో ఒక్కో డెలివరీ బాయ్‌కి డీలర్ నుండి ఆటో, డీజిల్, పెట్రోలు, జీతం ఇచ్చేవారని వివరించారు. ప్రస్తుతం ఆ పరిస్థితి లేదన్నారు. డీలర్లు తక్కువ కమిషన్ ఇస్తూ బెదిరింపు ధోరణిలో వ్యవహరిస్తున్నారని విచారం వ్యక్తం చేశారు. అదేవిధంగా రోజుకు వంద ఓటిపి కావాలని వేధిస్తున్నారన్నారు. నిజానికి పెట్రోలియం కంపెనీలు 85 ఓటిపి ఇస్తే సరిపోతుందన్నారు. డెలివరీ బాయ్స్ వేధింపులపై న్యాయపరమైన పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. తనను కార్యనిర్వాహక అధ్యక్షులుగా ఎంపిక చేసిన రాష్ట్ర అధ్యక్షులు ఎన్.శ్రీనివాస్‌గౌడ్, గౌరవ సలహాదారులు చామ కూర రాజు, ఉపాధ్యక్షులు పి.నర్సింగ్‌రావు, మమ్మద్ యూనుస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ అశోక్ కుమార్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. పలు గ్యాస్ ఏజెన్సీల డెలివరీ బాయ్స్ సత్యనారాయణను అభినందించారు.

12, 13 తేదీల్లో మే భారత్ బడ్జెట్ క్వెస్ట్-2026



సమావేశంలో మాట్లాడుతున్న అన్వేష్

సైఫాబాద్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త: కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 12, 13 తేదీలలో రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం చేగూర్ గ్రామం (శాంతి వనం)లో 'మై భారత్ బడ్జెట్ క్వెస్ట్-2026' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని మై భారత్ తెలంగాణ డిప్యూటి డైరెక్టర్ చింతల అన్వేష్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రంగారెడ్డి యువజన అధికారులు ఐసయ్య, ఖుష్బు గుప్తా, రాజేష్‌లతో కలిసి ఆయన మాట్లాడుతూ మై భారత్ బడ్జెట్ క్వెస్ట్-2026కి తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన, దక్షిణ జోన్‌కు ఈ కార్యక్రమం వేదిక కానున్నదన్నారు. 12వ తేదీన మహిళా అభ్యర్థులు నారీ శక్తి వికసిత్ భారత్ అవాజ్ అనే థీమ్‌తో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మహిళా యువజన పార్లమెంట్‌లో పాల్గొంటారని చెప్పారు. 13వ తేదీన జరిగే 'మై భారత్'పై సమావేశం కొనసాగుతుందని, ఈ సమావేశంలో రెండు నిపుణుల ప్యానల్ చర్చలు జరుగుతాయన్నారు. ఇవి నారీ శక్తి పేరిట వికసిత్ భారత్ స్వరం, ఇతి వృత్తంలో మహిళా యువ పార్లమెంట్ నిర్వహించబడుతుందని, అలాగే మహిళా ప్రతినిధులు మహిళా రిజర్వేషన్ బిల్లుపై పార్లమెంట్‌రీ తరహా చర్చల్లో పాల్గొంటారని ఆయన వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి, అధికారులు దిలీప్‌రెడ్డి, వేణు భగవత్ తదితరులు పాల్గొంటారని తెలిపారు.

దోమలు, వ్యాధులు, నివారణోపాయాలపై అవగాహన పెరగాలి : జోనల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి

వెక్టర్ కంట్రోల్ అవగాహన బైక్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభిస్తున్న జెడ్సి శ్రీనివాస్‌రెడ్డి

చాంద్రాయణగుట్ట, ఏప్రిల్ 10, ప్రభాతవార్త : దోమల వల్ల కలిగే వ్యాధులు, నివారణోపాయాల పట్ల ప్రజల్లో అవగాహన పెరగాలని జీహెచ్ఎంసి చార్మినార్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. అందుకు ఎంటమాలజీ విభాగం కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా 36వ రోజైన శుక్రవారం మలేరియా విభాగం ఆధ్వర్యంలో చార్మినార్ జోన్‌లో నిర్వహించిన వెక్టర్ కంట్రోల్ అవగాహన బైక్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు దోమల ద్వారా వ్యాపించే డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి వ్యాధులపై అవగాహన కల్పిస్తూ, ఇంట్లో, ఇంటి పరసరాలలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. శుభ్రత పాటించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో ఈ వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. మలేరియా విభాగం తరఫున ఫాగింగ్, యాంటీ లార్వ ఆపరేషన్స్ వంటి చర్యలు నిరంతరం కొనసాగుతున్నాయన్నారు. ఈ అవగాహన ర్యాలీతో ప్రజల్లో మంచి స్పందన లభించిందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. మలేరియా విభాగం సీనియర్ ఎంటమాలజిస్ట్ నామాల శ్రీనివాస్, సూపర్వైజర్లు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, సిబ్బంది పాల్గొన్నారు. ర్యాలీ నర్కిపూల్‌బాగ్ జిహెచ్‌యంసి చార్మినార్ జోన్ కార్యాలయం నుండి ప్రారంభమై డిఆర్‌డిఎల్, చాంద్రాయణగుట్ట చౌరస్తా మీదుగా తిరిగి జోనల్ కార్యాలయం వరకు సాగింది.

హజ్ యాత్రికులకు ఉచితంగా హెల్త్ క్యాంప్

యాత్రికులకు కిట్లు పంపిణీ చేస్తున్న కొత్వాల్

సైఫాబాద్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త: హజ్ యాత్రకు వెళ్ళే యాత్రికుల ఆరోగ్య భద్రతను దృష్టిలో పెట్టుకుని మినా సూపర్ స్పెషాలిటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఉచిత హెల్త్ క్యాంప్‌ను రాష్ట్ర మైనార్టి ఫైనాన్స్ కార్పోరేషన చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ హజ్ భవన్‌లో ప్రారంభించారు. ఈ హెల్త్ క్యాంప్ శుక్ర, శనివారాలలో కొనసాగుతుంది. ఈ సందర్భంగా యాత్రికులకు జనరల్ చెకప్‌తోపాటు వివిధ వైద్య పరీక్షలను నిర్వహించి అవసరమైన మెడికల్ కిట్లును ఉచితంగా పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా కొత్వాల్ మాట్లాడుతూ హజ్ యాత్రకు వెళ్ళే యాత్రికులు ముందుగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం ఎంతో అవసరమని చెప్పారు. ఆసుపత్రి ఛైర్మన్ హైదయతుల్లా ఖాన్ మాట్లాడుతూ ఆసుప్రతిలో రోగులకు మానవతా దృక్పథంతో అతి తక్కువ ఖర్చులతో విశేషమైన సేవలు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు హిదయాతుల్లా ఖాన్, బాసిత్ హుస్సేన్, సోహెబా షుకూర్, జవాద్ తదితరులు పాల్గొన్నారు.

99 రోజుల ప్రజాపాలన కార్యక్రమంలో ఎమ్మెల్యే దానం నాగేందర్

ఖైరతాబాద్, ఏప్రిల్ 10 (ప్రభాతవార్త): ఖైరతాబాద్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో 99 రోజుల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ప్రజాపాలన, పట్టణ ప్రణాళిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దానం నాగేందర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఖైరతాబాద్ లైబ్రరీ సమీపంలో నిర్వహించిన దోమల నివారణపై అవగాహన సదస్సులో పాల్గొని, ప్రజలు పారిశుధ్యం, డ్రైనేజీ వ్యవస్థపై ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే సర్వి హోటల్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సందర్శించి, వేసవి కాలంలో ప్రజలకు తాగునీటి సౌకర్యాలు కల్పించడం అవసరమని తెలిపారు.అంతకుముందు 39 మంది మహిళలకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల చెక్కులను పంపిణీ చేసినట్లు ఎమ్మెల్యే నాగేందర్ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే శ్రీగణేష్‌కు లబ్ధిదారుల కృతజ్ఞతలు

అడ్డగుట్ట,ఏప్రిల్ 10 ప్రభాతవార్త: ఎన్నో సంవత్సరాల క్రితం నుంచి నివాసం ఉంటున్న మారేడ్‌పల్లి లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలు జారీ చేయడంతో పాటు డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మించి ఫ్లాట్లు కేటాయించినందుకు శుక్రవారం తుకారాంగేట్‌లో నివాసం ఉంటున్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్‌ను లబ్ధిదారులు మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోండా డివిజన్‌కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత చిర్రబోయిన సంతోష్ యాదవ్, మారేడ్‌పల్లి డబుల్ బెడ్‌రూమ్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE VI SENIOR CIVIL JUDGE CUM ADDITIONAL JUDGE, CITY SMALL CAUSES COURT, AT HYDERABAD
I.P. No. 9 of 2024

Between:
1) **Chinavar Amarnath**
2) **Chinavar Uma** ...Petitioners
AND
Vinay & others ...Respondents

To,
1) **Pranaya,** S/o. Not Known, aged about: 35 years, Occ.: Business, R/o. H.No. 3-54, Gunj Road, Mahabubnagar. ...Respondent No.3
2) **Shravan** S/o. Not Known, aged about: 35 years, Occ.: Business, R/o. H.No.8-14-154, Sri Ram Colony, Saroornagar, Hyderabad. ...Respondent No.4
3) **Smt. Bharathi,** W/o. Not Known, aged about: 55 years, Occ.: Household, R/o. Opp. Royal School, Doodh Bowli, Hyderabad. ...Respondent No.7
4) **Ramakrishna** S/o. Not Known, aged about: 35 years, Occ.: Pvt. Employee, Office at Raheja Mind Space, 12-A Building, Hi-Tech City, Hyderabad. ...Respondent No.8
5) **Smt. M. Maheshwari,** W/o. M. Ravi, aged about: 33 years, Occ.: Household, R/o. H.No. 19-1-806, Maharajgunj, Doodh Bowli, Hyderabad. ...Respondent No.15
6) **P. Ravinder Gupta,** S/o. P. Vittal, aged about: 53 years, Occ.: Business, R/o. H.No.19-1-640/2, Maharajgunj, Doodh Bowli, Hyderabad. ...Respondent No.24

Sir/Madam,
Please take notice that the above named petitioners filed the above I.P. to declare them as Insolvents, against you and others before the above mentioned Hon'ble Court and the same is posted to **16-04-2026** for your Hon'ble Court, for filing your Counters, failing which the matter shall be appearance, as such be present on **16-04-2026 at 10:30 a.m.** before the decided in your absence as per law.

//By Order of the Court//
Sd/- G. SATYAJIT
Advocate
Office at: 14-10-1180, Lower Dhoolpet, Hyderabad Telangana State.
Cell No. 9000353939

వార్త CLASSIFIEDS

CHANGE OF NAME

★ **I, VURAKARANAM SAMBA SHIVA SHARMA,** S/O VURAKARANAM SUBBA RAO, R/O My City Residency, F.No-G7, P.No: 18, 19 & 20, Sri Sai Nagar, Bachupally, Medchal Malkajgiri Dist. Hyderabad, T.S. Changed my daughter name from V. JAITHYA SAI PADMA KRUTHI to **VURAKARANAM JAITHYA KRUTHI** with immediate effect.

★ **I, VURAKARANAM SAMBA SHIVA SHARMA,** S/O VURAKARANAM SUBBA RAO, R/O My City Residency, F.No-G7, P.No: 18, 19 & 20, Sri Sai Nagar, Bachupally, Medchal Malkajgiri Dist., Hyderabad, T.S. Changed my son name from VURAKARANAM SHIVA SAI MURALI VARSHITH to **VURAKARANAM MURALI VARSHITH** with immediate effect.

★ **I, Yarramadha Jyothi Basu W/o Narra Vijay Kumar** R/o. Flat No.103, Plot No. 88/100 Sree Sukruthi Islands Avenue, Kakatiya Hills, Pragathi Nagar, Medchal-Malkajgiri District, Hyderabad. Has Changed My Name as **Yerramadha Jyothi Basu** for future records purpose.

SITUATION VACANT

★ ప్రముఖ **IT Company** లో పార్కింగ్ ఏరియాలో పని చేయుటకు గార్డ్స్ కావలెను, జీతం 24400 (ESI PF కలుపుకుని). 12 Shift. **Call - 9030111563**
(Ro.No.1250)

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

తెలంగాణ ప్రభుత్వం
మల్కాజ్‌గిరి మునిసిపల్ కార్పొరేషన్
'ఇ'- ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

NIT No. 01/SE(M) మల్కాజ్‌గిరి జోన్/MMC/2026-27 తేది: 09.04.2026

క్ర.సం.1. నిట్ నం.: పైన పేర్కొన్నది. పనుల సంఖ్య : 03 పనులు. అంచనా మొత్తం : (రూ.లక్షలలో): 162.00. మొత్తం: 03 పనులు: 162.00. బిడ్స్ స్వీకరణలకు ప్రారంభ/చివరి తేదీ & సమయం: బిడ్ దాఖలు ప్రారంభ తేదీ & సమయం: 10.04.2026 సా.4.00గం. వద్ద. బిడ్ దాఖలు ముగింపు తేదీ & సమయం: 17.04.2026 సా.4.00గం. వద్ద. అధికారి పేరు & చిరునామా : సెల్ నం: SE, మల్కాజ్‌గిరి జోన్, MMC, సెల్ నం: 9154796465. తదుపరి వివరాలు https://www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.

సం/-. సూపరింటెండింగ్ ఇంజనీర్ కొరకు మల్కాజ్‌గిరి జోన్, **MMC.**

DIPR.NO. 489-PP/CL/ADVT/1/2026-27 తేదీ: 10.04.2026

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
ఆసక్తి వ్యక్తీకరణ

EOI ప్రకటన No.R.No: SWM/JLPM/JCB డ్రైవర్/C17-2/2025-26 తేది: 10.04.2026

జల్‌పల్లి మునిసిపాలిటీ మునిసిపల్ కమిషనర్ వారు, వ్యక్తిగత కన్సల్టెంట్‌లు/ఏజెన్సీలు/సంస్థల నుండి "జల్‌పల్లి సర్కిల్-17లో ఏప్రిల్ 2026 నుండి మార్చి 2027కు పారిశుధ్య నిర్వహణ నిమిత్తం JCB యొక్క నిర్వహణ మరియు లేబర్ నియామకానికి" కొటేషన్‌లు కోరుతున్నారు. ఆసక్తిగల పార్టీలు అందరూ ఫైనాన్షియల్ కోట్‌తో సహ ప్రతిపాదనను 18.04.2026న మ.3.00గం.కు లేదా ముందు స్వయంగా/పోస్ట్ ద్వారా డిప్యూటీ కమిషనర్ వారి కార్యాలయం, జల్‌పల్లి సర్కిల్-17, GHMCకు దాఖలు చేయవలెను. అర్హత ప్రమాణం : 1. EOI యొక్క నిబంధనలను తప్పక అంగీకరించాలి. 2. ఇదే తరహా పనుల స్వభావంలో అనుభవం గల కన్సల్టెంట్‌కు మాత్రమే ఎక్కువ ప్రాధాన్యత వుంటుంది. 3. సీల్డ్ టెండర్‌ను అంగీకరించడం లేదా తిరస్కరించటానికి డిప్యూటీ కమిషనర్ జల్‌పల్లి సర్కిల్-17 వారికి ఆస్తి అధికారాలు ఉన్నాయి. తదుపరి వివరాలను మీరు కార్యాలయం వేళలలో జల్‌పల్లి సర్కిల్-17 కార్యాలయాన్ని సంప్రదించవచ్చును.

సం/-. **DY.E.E (SWM),** జల్‌పల్లి సర్కిల్-17.

DIPR.NO. 521-PP/CL/ADVT/1/2026-27 తేదీ: 10.04.2026

IN THE COURT OF THE PRL DISTRICT JUDGE AT: SANGAREDDY
M. V. O.P. No. 163 OF 2019

Between:
V. Kumar and others ...**Claimants.**
And
C. Laxmaiah and others ...**Respondents.**

NOTICE

To,
Habib Hassan S/o Habeeb Aldruse, Aged: Major, Occ: Business, R/o H. No. 19-5-15/1, Kishan Bhgh, Bhahdhurpura (Mandal) Hyderabad. 500064.

Take notice that the above Claimants have filed claim for compensation on the death of V. Kiran in the motor accident against you and others before the HON'BLE PRL DISTRICT JUDGE AT SANGAREDDY. The said case is posted on 24-04-2026 for your appearance before the said court at about 10.30 a.m.

Hence I hereby call upon you to appear before the above said court on the above said date and time either in person or through advocate thoroughly instructed by you, otherwise the matter will be heard and determine setting as exparte in absence you.

(BY ORDER OF THE COURT)
CH. PRAKASH,
Advocate,
H.No.5-2-62/C/2/A/1, Kamdhenu Nivas, Beside Sahithi High School, Sai Krupa Nagar, Near District Court, Sangareddy-502001.
Cell: 9397307080

IN THE COURT OF THE HON'BLE XIV ADDL. CHIEFF JUDGE, CITY CIVIL COURT; AT :: HYDRRABAD
E.P. No. 136 OF 2025
IN
MVOP NO 1103 OF 2013

Between:-
1. N. Sathemma, W/o late Lalaiah, aged: 58 years, Occ: house maker, R/o: plot no 29, road No 4, Srisai Nagar, Lingogiguda, Hyderabad
2. N Radhika, D/o: Late Lalaiah, age: 32 years, Occu: house maker, R/o: plot no 29, road No 4,Srisai Nagar, Lingogiguda, Hyderabad ...**Decree-Holder**
AND
1. Bontha Srinivas, S/o: B. Ramulu, aged major, Occu. Business, R/o: H No: 240 subhas Chandrabose Nagar, New Hafeezpet, S. Lingampally, Ranga Reddy District.
Present Residing AT;
Vellimanedu Village, Chityala Mandal, Nalgonda district - 508114
Phone no : 9949905599
2. Marapally Janaradhan, S/o: M. Ramachnder, Aged Major, Occ: Driver, R/o: Plot No 30, Door No 5-78/1, Techaer's colony, Gurram Guda, Badagpet Municipal Corporation, Saroor Nagar Mandal, Ranga Reddy District.
Phone no : 9182336464 ...**Judgment-Debtor**

NOTICE
Please take notice that in E.P. No. 136 of 2025 in M.V.O.P. No. 1103 of 2013 on the file of the Hon'ble XIV Additional Chief Judge, City Civil Court, Hyderabad, you have been arrayed as Judgment Debtor/Respondent No.1.The Hon'ble Court, by order dated 18-03-2026, directed issuance of thispaper publication notice.Therefore, you are hereby required to appear before the Hon'ble Court on **17-04-2026 at 10:30 A.M.,** either in person or through your advocate, failing which the matter will be heard and decided in your absence.

// BY ORDER OF THE HON'BLE COURT //
Sd/- **KUDIKILLA HARIKRISHNA ADVOCATE,** Ph- 9700026367

IN THE COURT OF THE HON'BLE XIV ADDL. CHIEFF JUDGE, CITY CIVIL COURT; AT :: HYDRRABAD
E.P. No. 137 OF 2025
IN
MVOP NO 710 OF 2013

Between:-
N. Sathemma, W/o late Lalaiah, aged: 58 Years, Occ: house maker, R/o: plot no 29, road No 4, Srisai Nagar, Lingogiguda, Hyderabad ...**Decree-Holder**
AND
1. Bontha Srinivas, S/o: B. Ramulu, aged major, Occu: Business, R/o: H No: 240 subhas Chandrabose Nagar, New Hafeezpet, S. Lingampally, Ranga Reddy District.
Present Residing AT;
Vellimanedu Village, Chityala Mandal, Nalgonda District-508114.
Phone no: 9949905599
2. Marapally Janaradhan, S/o: M. Ramachnder, Aged Major, Occ: Driver, R/o: Plot No 30, Door No 5-78/1, Techaer's colony, Gurram Guda, Badagpet Municipal Corporation, Saroor Nagar Mandal, Ranga Reddy District.
Phone no: 9182336464 ...**Judgment-Debtor's**

NOTICE
Please take notice that in E.P. No.137 of 2025 in M.V.O.P. No.710 of 2013 on the file of the Hon'ble XIV Additional Chief Judge, City Civil Court, you have been arrayed as Judgment Debtor/Respondent No.1. The Hon'ble Court, by order dated 18-03-2026, directed issuance of this paper publication notice.
Therefore, you are hereby required to appear before the Hon'ble Court on **17-04-2026 at 10:30 A.M.,** either in person or through your advocate, failing which the matter will be heard and decided in your absence.

// BY ORDER OF THE HON'BLE COURT //
Sd/- **KUDIKILLA HARIKRISHNA, ADVOCATE,** Ph- 9700026367.

IN THE COURT OF THE HON'BLE V JUNIOR CIVIL JUDGE. C.C.C. AT : HYDERABAD. O.S. No. 903 of 2026

Between :-
Smt. Gopisetti Lakshmi @ Gopisetti Rajya Lakshmi
W/o. Late Gopisetti Mohan Rao
R/o. Flat No.202, H.No. 8-4-542/A/1, Erragadda Hyderabad-Telangana ...**Plaintiff.**
AND
1. The Tahsildar, Khairtabad Mandal, Hyderabad-Telangana
2. All Concerned. . ...Defendants

Please take notice that the above named Plaintiffs have filed the above suit for Declaration of Legal heir of Late GOPISETTI KALYAN CHAKRAVARTHY S/o. Late GOPISETTI MOHAN RAO who died on 31-01-2026 at Erragadda, Hyderabad-Telangana. Leaving Behind the plaintiff as his legal heir and if any person have any objection or claim, shall appear personally or through counsel on **29-04-2026 at 10-30 AM** before the Hon'ble V Junior Civil Judge, CCC, at Hyderabad, otherwise the Hon'ble Court will proceed according to law.

//By order//
M/s Hameed Pasha
Advocate
10-2-400, Asif Nagar
Hyderabad, T.S.
Cell No. 9849713633

బాటసారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం

మంచినీళ్లు అందజేస్తున్న తోట మహేష్‌యాదవ్

ఎల్.బి.నగర్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:
పెరుగుతున్న వేసవి ఎండలను దృష్టిలోని పెట్టుకొని చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామని బిఆర్ఎస్ పార్టీ చైతన్యపురి డివిజన్ అధ్యక్షుడు తోట మహేష్‌యాదవ్ పేర్కొన్నారు. చైతన్యపురి డివిజన్ బాబు బిల్డింగ్ చౌరస్తా వద్ద తోట మహేష్‌యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం మహేష్ యాదవ్ చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజురోజుకు ఎండలు తీవ్రమవుతున్న నేపథ్యంలో చలివేంద్రాన్ని అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. బాటసారులు, వాహనదారుల దాహాన్ని తీర్చడానికి చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. వేసవి ఎండలలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీశైలంయాదవ్, రమేష్, రాజు, సాయి, మల్లేష్, శ్రీను, పి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పండుగ సాయన్న విగ్రహావిష్కరణకు భూమి పూజ

సాయన్న చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ప్రశాంత్‌ముదిరాజ్

ఎల్.బి.నగర్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:
తెలంగాణ ముదిరాజ్ జేఏసీ ఎల్బీనగర్, మహేశ్వరం నియోజకవర్గాల ఆధ్వర్యంలో పండుగ సాయన్న విగ్రహ కమిటీల ఆధ్వర్యంలో, సలహాదారులు టీఎంజేఏసీ చైర్మన్ పోల్కం లక్ష్మీనారాయణముదిరాజ్, టీఎంజేఏసీ కన్వీనర్ డాక్టర్ గుండ్లపల్లి శ్రీను ముదిరాజ్ మార్గదర్శకత్వంలో, ప్రజావీరుడు తెలంగాణ రాబిన్‌హుడ్ పండుగ సాయన్నముదిరాజ్ విగ్రహం భూమిపూజ అధికారిక ఫోటో ప్రతిష్ఠాపన శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎల్బీనగర్ ముదిరాజ్ జేసీ నాయకులు అమరేశ్‌ముదిరాజ్, టిఎంజేఏసీ హైదరాబాద్ జనరల్‌సెక్రటరీ పోల్కం ప్రశాంత్‌ముదిరాజ్ మద్దతు అందించారు. ఈ కార్యక్రమంలో ఉప్పలవేణి రేణుక, కన్నా ముదిరాజ్, గొడుగు శ్రీరాములు ముదిరాజ్, వలిశెట్టి మహేష్, సాయిరామకృష్ణ, ఆకుల వెంకటేష్, చెక్కల మోహన్‌రాజ్, స్వామి ముదిరాజ్, పల్లె అజయ్‌కుమార్, పి.భీంరాజ్‌ముదిరాజ్, కోయల నాగరాజు, పుట్ట వెంకట్, కయ్యాల నాగరాజు, గోడుగు శివరామ్, గోడుగు యశ్వంత్, మధు, చందు, జి.సందీప్, గడేపల్లి సన్నీ, జి.కిరణ్, పిట్టల నవీన్ బాబు, జొర్కా లింగస్వామి, గోడుగు రాజవరం, మేకల ధనరాజ్, బొమ్మ విద్యాకర్, వెంకన్న, ఈర్ల కుమార్, చెరవేని నవీన్, నాగేరి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల విజయమే లక్ష్యంగా పనిచేస్తున్నాం : చైర్మన్ వినయ్‌కుమార్ రెడ్డి

విద్యార్థులతో కలిసి కేక్‌ను కట్‌చేస్తున్న చైర్మన్

హుడాకాంప్లెక్స్,10 ఎప్రిల్, ప్రభాతవార్త : ఐఆర్ఎఫ్ అస్త్రంతో ఎస్ఎస్‌సిసిజిఎల్ 25 ఫలితాల్లో అల్ ఇండియా ర్యాంకులతో ఐఏసి ఈ ప్రభంజనం సృష్టించి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల సాధనలో దేశంలోనే తిరుగులేని శక్తిగా ఎదిగిందని ఐఏసి చైర్మన్ వినయ్‌కుమార్ రెడ్డి, డైరెక్టర్ శ్రీనివాస్‌లు హర్షం వ్యక్తం చేశారు. ర్యాంకులు సాధించిన వారిని సన్మానించి కేకు చేసి సంబురాలు జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2025 ఫలితాల్లో మరోసారి చరిత్రను తిరగరాసిందని తెలిపారు. 2025 ఫలితాల్లోన అల్ ఇండియా 54, 59, 120, 287, 324, 349 వంటి ట్యాప్ ర్యాంకులను సాదించిందని తెలిపారు. విద్యార్థుల విజయమే లక్ష్యండా కృషి చేస్తున్న అధ్యాపక, అధ్యాపకేతర బృందానికి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

కాలనీల సమగ్రాభివృద్ధికి కృషి : సబితా ఇంద్రారెడ్డి

పనులను ప్రారంభిస్తున్న సబితా ఇంద్రారెడ్డి

హుడాకాంప్లెక్స్,10 ఎప్రిల్, ప్రభాతవార్త : కాలనీల సమగ్రాభివృద్ధికి కృషి చేస్తానని మాజీ మంత్రి, మహేశ్వరం శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. సరూర్‌నగర్ డివిజన్ హుడాకాంప్లెక్స్ నుండి నెక్సా షోరూం వరకు వాటర్ వర్క్స్ నిధులు 55లక్షలతో ఏర్పాటు చేయనున్న డ్రైనేజీ నిర్మాణం పనులను శుక్రవారం అమే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హుడా కాంప్లెక్స్ కాలనీ ప్రజలు సుధీర్ఘకాలంగా డ్రైనేజీ సమస్యతో బాధపడుతున్నారని ఇకనుండి అ సమస్య ఉండదన్నారు. ప్రజల సంక్షేమం కొరకు తాను నిరంతరం కృషి చేస్తున్నట్లు అమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జలమండలి డిజీఎం చందునాయక్, మేనేజర్ మమత, కాలనీ వాసులు అనూప్‌రాజ్, మల్లారెడ్డి, పునీత్‌రాజ్, సుగురప్పా, పద్మావతి, బిఆర్ఎస్ మహేశ్వం నియెజకవర్గ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ, నాయకులు ధర్పల్లి అశోక్,లోకసాని కొండల్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, రాజ్‌కుమార్ గుప్తా గోవర్దన్‌రెడ్డి, శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సేవకులకు పురస్కారాలు

ఎల్.బి.నగర్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:
వివిధ రంగాలకు సంబంధించి సామాజిక సేవలు చేస్తున్న వారికి పురస్కారాలు అందజేస్తున్నట్లు లైన్స్ క్లబ్ జిల్లా కార్యదర్శి డాక్టర్ బి.విజయరంగ తెలిపారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని సామాజిక సేవకులకు 2026 పురస్కారాల ప్రధాన కార్యక్రమాన్ని ఈనెల 14వ తేదీన ఆబిట్స్ పీపుల్స్ ప్లాజా ఎడ్యుకేషన్ ట్రస్ట్ హాల్లో ప్రధానం చేస్తున్నట్లు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్తాకు శుక్రవారం లయన్స్ క్లబ్ ప్రతినిధులు ఆహ్వాన పత్రికను అందజేశారు. జీవనది ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు ఇంటి లక్ష్మిదుర్గ, లయన్స్ క్లబ్ సబ్యులు జులూరి గోపికృష్ణ, కల్పనా సాంత్ పాల్గొన్నారు.

దయానంద్ గుప్తకు పత్రికను అందజేస్తున్న విజయరంగ

ఘనంగా శ్రీ మల్లెల మైసమ్మ విగ్రహా పునః ప్రతిష్ఠాపన

లక్ష్మినారాయణకాలనీలో జరిగిన శ్రీ మల్లెల మైసమ్మ ఆలయ పునః నిర్మాణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తదితరులు

పూజలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మందముల పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

ఉప్పల్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త : రామంతాపూర్ లక్ష్మి నారాయణకాలనీలోని శ్రీ మల్లెల మైసమ్మ ఆలయ పునః నిర్మాణం,విగ్రహ ప్రతిష్ట మహోత్సవం గురువారం అంగ రంగ వైభవంగా నిర్వహించారు. అధ్యక్షుడు పసుల లుకాస్, ఆలయ కమిటి చైర్మన్ మధుబాబు, గౌరవ అధ్యక్షుడు అలుగువెల్లి వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి సురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మందముల పరమేశ్వర్‌రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ శ్రీ మల్లెల మైసమ్మ ఆలయం అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఆలయంలో వివిధ సౌకర్యాలు కల్పించిన కమిటి నేతలను అభినందించారు. అదే విధంగా మైసమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మందముల పరమేశ్వర్‌రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళ వాయిద్యాల నడుమ వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయ మండపంలో పరమేశ్వర్‌రెడ్డికి ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు లుకాస్, కాలనీ పెద్దలు నాగేశ్వర్‌రావు, రిటైర్ట్ అధికారి వెంకటేశ్వరరావు, ఆర్టీసీ కుమార్, మురళీరెడ్డి, అచ్చిరెడ్డి, శ్రీధర్ ప్రసాద్, నామిని నాగరాజు, వివిఎన్‌కె ప్రసాద్, డివిఎస్ నగేష్, మదర్‌వలీ, ఇస్మాయిల్, మదర్, సుధాకర్, బ్రహ్మాచారి, బిక్షపతిచారి, శ్రీను, వేణు, మాచర్ల ప్రతిభ, శోభన్‌బాబు, మన్మదరావు, హరి, దివాకర్, మీసాల రాములు, యాదగిరి, కేశవరెడ్డి, మల్లూ బాయ్, నరసింహాచారి, శ్రీహరిచారి, కాంగ్రెస్ పార్టీ నేతలు ఆకారపు అరుణ్, వల్లపు శ్రీకాంత్ యాదవ్, బిఆర్ఎస్ నేత పాయసం గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

భగత్ సింగ్ స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి : ఇన్‌స్పెక్టర్ రవి కుమార్

తుర్కయంజాల్ ఏప్రిల్10,ప్రభాతవార్త
అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) ఆదిభట్ల సర్కిల్ సమితి ఆధ్వర్యంలో తుర్కయంజాల్ జేబి గ్రౌండ్స్ లో 8,9 లలో నిర్వహించిన భగత్ సింగ్ ప్రీమియర్ లీగ్ (బీపీఎల్) బహుమతుల ప్రదానోత్సవంలో గెలుపొందిన విన్నర్స్ టీమ్ ఇంజాపూర్ లయన్స్ మరియు రన్నర్స్ టీమ్ అరుణ్ 11 జట్ల విజేతలకు ఆదిభట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ ,ఎస్ఐ సైదయ్య , సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఒరుగంటి యాదయ్య, ట్రోఫీల స్పాన్సర్స్ శ్రీ రామ ఎడ్యుకేషనల్ చైర్మన్ గంగాపురం యాదయ్య, కాకతీయ ప్రింటర్ ఫౌండర్ వెంకటేష్, సిపిఐ ఆదిభట్ల సర్కిల్ సమితి కార్యదర్శి కాటమరాజు గౌడ్, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి శివ కుమార్ గౌడ్ బహుమతులు అందజేశారు. ఈ సంధర్భంగా ఆదిభట్ల సర్కిల్ సి.ఐ రవి కుమార్ మాట్లాడుతూ యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందించడం, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా నిర్వహించిన భగత్ సింగ్ క్రికెట్ టోర్నమెంట్ బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగిందన్నారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో అమరుడైన విప్లవకారుడు భగత్ సింగ్ స్ఫూర్తి యువతకు మార్గదర్శకమని అన్నారు. భగత్ సింగ్ వంటి మహనీయుల త్యాగం యువతకు ప్రేరణ. క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఐక్యత, పోరాట స్ఫూర్తిని పెంపొందిస్తాయన్నారు . డ్రగ్స్ వంటి

దుష్ప్రభావాల నుండి దూరంగా ఉండి క్రీడలు, విద్యలో ముందుకు సాగాలన్నారు. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఒరుగంటి యాదయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు క్రీడాకారులకు అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. క్రీడాకారుల కోసం క్రీడా మైదానాలు, ఆధునిక శిక్షణ కేంద్రాలు, కోచింగ్ సదుపాయాలు మరియు ఆర్థిక సహాయ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో రాష్ట్రాన్ని క్రీడల రంగంలో అగ్రస్థానంలో నిలిపేందుకు ప్రభుత్వం కృషిచేయాలన్నారు. ట్రోఫీ స్పాన్సర్ శ్రీ రామ ఎడ్యుకేషనల్ చైర్మన్ గంగాపురం యాదయ్య కాకతీయ ప్రింటర్ ఫౌండర్ వెంకటేష్ గార్లకు అభినందలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా సమితి సభ్యులు గణేష్, మధుకర్, జోసెఫ్, హరికృష్ణ,రాజు గౌడ్, అక్షయ్, 15 జట్ల క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు

నాదర్‌గుల్ కాసువాగు రైతుల నిరసన కార్యక్రమానికి కాంగ్రెస్ సంఘీభావం

సరూర్‌నగర్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త: మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం నాదర్‌గుల్ గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 613 (119)లో ఉన్న కాసువాగు భూముల్లో సాగు చేస్తున్న రైతులు తమకు న్యాయం చేయాలని చేపట్టిన నిరసన కార్యక్రమానికి కాంగ్రెస్ నేతలు సంఘీభావం తెలిపారు. ఈ మేరకు పెద్ద సంఖ్యలో హాజరైన నాయకులు రైతులు చేపట్టిన వంటా వార్పు కార్యక్రమానికి హాజరై మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాడు ఇందిరా గాంధీ ప్రధానిగా ఉన్న సమయంలోనే బడుగు, బలహీన వర్గాల రైతులకు భూములను ఇచ్చిందని గుర్తు చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు ఏ మాత్రం న్యాయం చేయలేదని వారు ఆరోపించారు. కాసువాగు రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని వారు స్పష్టం చేశారు. స్థానిక మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కెఎల్ఆర్ కాసువాగు రైతుల సమస్యపై స్పందించి వారికి న్యాయం చేయడానికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కలిసారని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షాన నిలిచి వారికి అన్యాయం జరగకుండా చర్యలు తీసుకుంటుందని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి, సీనియర్ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే యెల్మేటి అమరేందర్‌రెడ్డి, భాగ్యనగర్ సొసైటీ మాజీ పిఏసి చైర్మన్ బంగారు బాబు, పార్టీ నాయకులు వంగేటి ప్రభాకర్‌రెడ్డి, సామ ప్రభాకర్‌రెడ్డి, నవారు మల్లారెడ్డి, సామిడి గోపాల్‌రెడ్డి, పుట్టగళ్ల జగన్, అంకంగారి వెంకటేశ్‌గౌడ్, వల్లపు సుభాన్ యాదవ్, అహ్మద్ బామ్, అమృతానాయుడు, కాట్నే పద్మ, పలువురు నాయకులతో పాటు కాసువాసు రైతులు పాల్గొన్నారు.

నాదర్‌గుల్ కాసువాసు రైతుల వంటావార్పు నిరసన కార్యక్రమానికి హాజరైన టిపిసిసి కార్యదర్శి యెల్మేటి అమరేందర్‌రెడ్డి తదితరులు

విద్యుత్ ఆర్టిజన్లను రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించాలి : కన్వీనర్ సురేష్ గౌడ్

మలక్ పేట, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:
విద్యుత్ ఆర్టిజన్లను రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించాలనీ సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ సౌత్ సర్కిల్ జేఏసీ సోషల్ మీడియా కన్వీనర్ సురేష్ గౌడ్ డిమాండ్ చేశారు. తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ అస్మాన్ ఘాడ్ డివిజన్ ఆధ్వర్యంలో విద్యుత్ ఆర్టిజన్, అన్ మ్యాన్డ్, పీస్ రేటు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆస్మాన్ ఘాడ్ విద్యుత్ కార్యాలయం వద్ద ముడవ రోజు సంపూర్ణంగా నిరవధిక సమ్మె కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ గౌడ్ మాట్లాడుతూ విద్యుత్ ఆర్టిజన్, అన్ మ్యాన్డ్, పీస్ రేటు కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని పేర్కొన్నారు. తమ సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. విద్యా అర్హతల ఆధారంగా ఆర్టిజన్ ఉద్యోగుల కన్వర్షన్ చేయాలని డిమాండ్ చేశారు. ఆర్టిజన్లకు ఏపీఎస్ ఈబి సర్వీస్ రూల్స్ అమలు చేయాలని, టిజిఎస్పిడీసీఎల్, టీజీఎస్పీడీసీఎల్ లలో అన్ మ్యాన్డ్ వర్కర్లను ఆర్టిజన్లుగా విలీనం చేసుకోవాలని కోరారు. విద్యుత్ సంస్థలో 2016 డిసెంబర్ 4వ తేదీ కంటే ముందు అన్ని అర్హతలు ఉండి పనిచేస్తూ, ఇప్పటికీ అవుట్ సోర్సింగ్ కాంట్రాక్ట్ కార్మికులుగా కొనసాగుతున్న వారిని ఆర్టిసన్లుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సంస్థల్లో పని చేస్తున్న పీస్ రేట్ కార్మికులకు జీవో నెంబర్ 11 ప్రకారం కనీస వేతనాలు చెల్లించాలని పేర్కొన్నారు. 2026 పి.ఆర్.సి అమలు చేయాలని కోరారు. తాము ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. తమ సమస్యల ను పరిష్కరించే వరకు నిరవధిక సమ్మె కార్యక్రమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జి.దాసు, సుభాష్ , లక్ష్మీనారాయణ, గాబ్రి యల్, ప్రభాకర్, ఫయిమ్, ముజిబ్, ఆంజనేయులు, శ్రీధర్, అంజనప్ప, మేరాజ్, రవీందర్ , అశోక్, వినోద్ గౌడ్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టిజన్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆస్మాన్ ఘాడ్ విద్యుత్ కార్యాలయం వద్ద ముడవ రోజు నిరవధిక సమ్మె కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సురేష్ గౌడ్, దాసు, సుభాష్ తదితరులు.

ఘనంగా ప్రపంచ హోమియోపతి దినోత్సవ వేడుకలు

రామంతాపూర్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త : ప్రపంచ హోమియోపతి దినోత్సవం సందర్భంగా రామంతాపూర్‌లోని హోమియోపతి కళాశాలలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా అయూష్ విభాగం డైరెక్టర్ డా.పెరుగు శ్రీకాంత్ బాబు, అడిషనల్ డైరెక్టర్, కళాశాల ప్రిన్సిపల్ డా.ఎన్. లింగరాజు, యునాని అడిషనల్ డైరెక్టర్ వసంతరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హోమియో పితామహుడు డా.శామ్యుల్ హనిమాన్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో అయూష్ విభాగం డైరెక్టర్ డా.పెరుగు శ్రీకాంత్ బాబు మాట్లాడుతూ హోమియోపతికి ప్రభుత్వం ఎంతో చేయూత అందిస్తుందని, విద్యార్థులు వైద్య శాస్త్రానికి మంచి పేరు తీసుకుని రావాలని సూచించారు. యువ వైద్యులకు అయూష్ వైద్యంపై ఎంతో వరాలు ఇచ్చి ప్రోత్సహిస్తుందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అన్ని రంగాల్లో హోమియో విద్యార్థులు రాణిస్తున్నారని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్, అయూష్ అడిషనల్ డైరెక్టర్ డా.లింగరాజు మాట్లాడుతూ హోమియోపతి కళాశాలలో ప్రభుత్వం చేపడుతున్న వివిధ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, భావి వైద్యులుగా వారికి తగు సహకారం అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని ఆరు హోమియోపతి కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో రక్తదానం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో హోమియోపతి కళాశాల అధ్యాపకులు డా.శ్రీనివాస్‌రెడ్డి, డా.పార్థసారధి, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

జరిగిన హోమియోపతి దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న అయూష్ డైరెక్టర్ డా.పెరుగు శ్రీకాంత్ బాబు, ప్రిన్సిపల్ డా.లింగరాజు తదితరులు

ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి
: వ్యవస్థాపక అధ్యక్షుడు కూరెళ్ళ మహేష్ కుమార్

మహనీయుల జయంతి ఉత్సవాల కరపత్రాలను ఆవిష్కరిస్తున్న తెలంగాణ సోషలిస్టు స్టూడెంట్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కూరెళ్ళ మహేష్ కుమార్ తదితరులు

మలక్ పేట, ఏప్రిల్ 10, ప్రభాతవార్త
మహనీయుల జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ముసారాంబాగ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించనునట్లు తెలంగాణ సోషలిస్టు స్టూడెంట్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కూరెళ్ల మహేష్ కుమార్ పేర్కొన్నారు. మలక్ పేట్ లోని తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మహనీయుల జయంతి ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాలను వ్యవస్థాపక అధ్యక్షుడు కూరెళ్ళ మహేష్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలకు ముఖ్య అతిథులుగా బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరిగారి ప్రీతం, మలక్ పేట్ నియోజకవర్గం ఎమ్మెల్యే అహ్మద్ బలాల విచ్చేయనున్నట్లుతెలిపారు. జయంతి వేడుకలను పురస్కరించుకుని అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సోషలిస్టు స్టూడెంట్ అసోసియేషన్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు సతీష్ మహజన్, వర్కింగ్ ప్రసిడెంట్ కూరెళ్ల ఉదయ్, కార్యవర్గ సభ్యులు చంద్రశేఖర్, సిద్ధూ, ప్రణయ్, వంశీ, నాని, లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

దేవాలయ అభివృద్ధికి కృషి : చైర్మన్ బాబు శ్రీనివాస్

భక్తులకు చీరలను పంపిణీ చేస్తున్న దేవాలయం చైర్మన్ బాబు శ్రీనివాస్, వైస్ చైర్మన్ చౌకి రవికుమార్ తదితరులు

మలక్ పేట, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:
శ్రీ పోచమ్మ దేవాలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని దేవాలయం కమిటీ చైర్మన్ బాబు శ్రీనివాస్, వైస్ చైర్మన్ చౌకి రవికుమార్ లు పేర్కొన్నారు. మలక్ పేట లోని శ్రీ పోచమ్మ దేవాలయంలో వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదే విధంగా దేవాలయంలో జరిగిన కార్యక్రమంలో భక్తులకు చీరలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవాలయానికి విచ్చేసే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పింస్తున్నమని వివరించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు శివకుమార్, గుల్ల రాజు, బాలరాజ్ గౌడ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

దోమల నివారణపై అవగాహన

దోమల నివారణపై అవగాహన ర్యాలీని నిర్వహిస్తున్న దృశ్యం

సరూర్‌నగర్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త: ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జిహెచ్ఎంసి బడంగ్‌పేట్ సర్కిల్-16లో దోమల నివారణపై అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా దోమల బెడదను అరికట్టడానికి చేపట్టాల్సిన చర్యలతో పాటు సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై లెనిన్‌నగర్ హుడా కాలనీలో నిర్వహించిన కార్యక్రమంలో అవగాహన కల్పించారు. ఇంటి పరిసరాల్లో మురికి నీరు నిల్వ ఉండకుండా చూడాలని, ఇళ్ళల్లో కొబ్బరి చిప్పలు, పాత టైర్లు ఉండకుండా చూసుకోవాలని, కూలర్లలో నీటిని ఎప్పటికప్పుడు తొలగించాలని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ సమ్మయ్య, ఎఎంహెచ్ఓ డాక్టర్ ప్రవీణ్‌కుమార్, డిఇఇ అభినయ్‌కుమార్, ఎఇఇ గంగా ప్రసాద్, యుసిడిపిఓ అశ్విని, ఎంట్రమాలజీ రవీంద్రనాథ్‌రెడ్డి, వైద్య సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, ఆశావర్కర్లు, ఐకెపి సిబ్బంది, సర్కిల్ పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పహాడీషరీఫ్ పిఎస్‌లో రికవరీ సెల్‌ఫోన్ల అందజేత

రికవరీ చేసిన సెల్‌ఫోన్లను ఫిర్యాదుదారులకు అందజేస్తున్న పహాడీషరీఫ్ ఇన్స్ పెక్టర్ లక్ష్మీనారాయణరెడ్డి

సరూర్‌నగర్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త: మొబైల్ ఫోన్లు చోరీకి గురైనా లేదా పోగొట్టుకున్నా బాధితులు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని పహాడీషరీఫ్ ఇన్స్ పెక్టర్ లక్ష్మీనారాయణరెడ్డి సూచించారు. నమోదైన కేసులను దర్యాప్తు చేయడం ద్వారా రికవరీ అయిన 23 సెల్ ఫోన్లను శుక్రవారం పోలీస్ స్టేషన్‌లో బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఇన్స్ పెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వానికి చెందిన సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ (సిఇఐఆర్) సాంకేతికతను ఉపయోగించి సెల్‌ఫోన్ల రికవరీ చేశామని వెల్లడించారు. కాగా పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను తిరిగి పొందిన బాధితులు పహాడీషరీఫ్ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు, క్రైం సిబ్బంది పాల్గొన్నారు.

నాదర్‌గుల్ డివిజన్‌లో రోడ్లు, డ్రైనేజ్ సమస్యలు పరిష్కరించాలి: బిఎస్‌పి

సరూర్‌నగర్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త: బడంగ్‌పేట్ సర్కిల్ పరిధిలోని నాదర్‌గుల్ డివిజన్‌లో డ్రైనేజీ, రోడ్ల సమస్యలను పరిష్కరించాలని మహేశ్వరం నియోజకవర్గ బిఎస్‌పి ఇంఛార్జి కేతావత్ బహుగుణ డిసిని కోరారు. ఈ మేరకు శుక్రవారం ఆయన సర్కిల్ కార్యాలయానికి వెళ్ళి ఒక వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్‌లోని చాలా కాలనీల్లో డ్రైనేజీ, రోడ్ల సమస్యలతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఈ మేరకు సత్వరమే రోడ్లు, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని కోరారు.

విద్యుత్ సమస్యలపై వినతి

వినతిపత్రం అందజేస్తున్న నెమలి అనిల్

నాచారం, ఏప్రిల్ 10 ప్రభాతవార్త : బస్తీబాట" కార్యక్రమంలో భాగంగా మల్లాపూర్ డివిజన్‌లోని పలు కాలనీలను సందర్శించిన సందర్భంగా, అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలు వెలుగులోకి వచ్చాయి.పలు బస్తీలలో వీధి దీపాలు లేకపోవడం వల్ల రాత్రి వేళల్లో చీకటి నెలకొని,కొందరు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. అదేవిధంగా చీకట్లో వీధుల్లో కుక్కల బెడద పెరగడం వల్ల ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు.స్పీడ్ బ్రేకర్ల వద్ద సరైన వెలుతురు లేకపోవడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని నివాసితులు తెలిపారు.ఈ సమస్యల పరిష్కారం కోసం, నెమలి అనిల్ గారు ఈరోజు విద్యుత్ శాఖ డీఈ సుబ్బారావుని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు.అవసరమైన చోట కొత్త కరెంటు స్తంభాలను ఏర్పాటు చేయాలని కోరారు. ప్రజల భద్రత మరియు సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకొని, ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం కృషి కొనసాగుతుందని నెమలి అనిల్ తెలిపారు

అన్నపూర్ణ కాలనీలో సిమెంట్ రోడ్డు నిర్మాణం పూర్తి

పనులను పర్యవేక్షిస్తున్న మాజీ కార్పొరేటర్

నాచారం, ఏప్రిల్ 10 ప్రభాతవార్త : హెచ్ఎంటి నగర్ డివిజన్‌లోని అన్నపూర్ణ కాలనీ రోడ్ నెంబర్1లో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను మాజీ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ పర్యవేక్షణలో పూర్తి చేశారు. కొద్ది రోజులుగా వివిధ కారణాలతో ఆలస్యమైన ఈ పనులను ఆమె అధికారులతో పాటు కాంట్రాక్టర్‌తో మాట్లాడి వేగవంతం చేయించారు.రోడ్డు నిర్మాణం పూర్తవడంతో ఆనందం వ్యక్తం చేసిన కాలనీవాసులు మాజీ కార్పొరేటర్‌ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాగభూషణం, విఠల్ యాదవ్, నారాయణ రెడ్డి, కట్ట బుచ్చన్న గౌడ్, షేక్ రఫీక్, యాకి, సాయిజెన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

దోమల నియంత్రణ చేపట్టాలి

ఎల్.బి.నగర్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:
ఎల్బీనగర్ మున్సిపల్ కార్యాలయంలో నూతన ఫాగింగ్ యంత్రాలను ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమల వల్ల ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని గుర్తించి దోమలపై యుద్ధం నిరసనలో భాగంగా నా అభిమానులు స్వంతనిధులతో ఫాగింగ్ యంత్రాలు కొనుగోలు చేసి సాయంత్రం పూట ఫాగింగ్ చేయడం జరుగుతుందని తెలిపారు. గత భారస ప్రభుత్వంలో కేటీఆర్ సూచనల మేరకు ప్రజసమస్యల మీద ఎంతో చిత్తశుద్ధితో ముందుచూపుతో ఆలోచించి చెరువుల్లో గుఱ్ఱపుడెక్క ఆకు పేరుకొనిపోకుండా దోమల నివారణకు డ్రోన్స్ సహాయంతో ప్రయోగాత్మకంగా పరీక్షలు నిర్వహించి సఫలీకృతం అయ్యామన్నారు. దోమలపై యుద్ధం కార్యక్రమం చేయడం వల్ల ప్రభుత్వంలో చలనం వచ్చి ఫాగింగ్ యంత్రాలను కేటాయించిందన్నారు.కార్యక్రమంలో జోనల్‌కమిషనర్ హేమంత్ కేశవ్‌పాటిల్,డిప్యూటీ కమీషనర్లు,పాల్గొన్నారు.

వెంకట్‌రెడ్డినగర్‌కు రూ.కోటి నిధులు మంజూరు : ఎంపీఆర్

రామంతాపూర్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త : రామంతాపూర్ వెంకట్ రెడ్డి నగర్ డివిజన్‌కు ప్రభుత్వం మరోసారి భారీగా నిధుల మంజూరు చేసిందని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మందముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఉప్పల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన కాలనీ నేతలకు నిధుల మంజూరు పత్రాలు అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వెంకట్‌రెడ్డినగర్ డివిజన్‌కు రూ.ఒక కోటి నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ,సీసీ రోడ్లు అభివృద్ధి పనులను చేపట్టనున్నారని తెలిపారు. త్వరలోనే మిగతా కాలనీలలో అభివృద్ధి పనులకు కూడా భారీ నిధులను మంజూరు చేయిస్తామని తెలిపారు. అన్ని రంగాల్లో వెంకట్ రెడ్డి నగర్ డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్టుగా తెలిపారు. వెంకట్ రెడ్డి నగర్ డివిజన్‌లోని శ్రీనివాసపురం కాలనీ, స్ట్రీట్ నంబర్ 3లో రూ.20లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం, రూ.20 లక్షల తో సీసీ రోడ్డు నిర్మాణం, రామ్ రెడ్డి నగర్ కాలనీ స్ట్రీట్ నంబర్ 9,8,3,లో రూ.36 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం పనులు, విజ్ఞాన్ జోతి హైస్కూల్ నుండి వాసవి నగర్ స్ట్రీట్ నంబర్ 1 వరకు రూ.25 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం మంజూరు చేయించినట్లు తెలిపారు. నిధుల మంజూరుకు కృషి చేసిన సిఎం రేవంత్‌రెడ్డి, ఇంచార్జీ ఎం. పరమేశ్వర్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కాలనీ సంఘం నేతలు పాల్గొన్నారు.

ఐదు సంవత్సరాల బాలుడిపై లైంగిక దాడికి పాల్పడిన మైనర్

మలక్ పేట, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:
ఐదు సంవత్సరాల బాలుడి పై 14 సంవత్సరాల మైనర్ బాలుడు లైంగిక దాడికి పాల్పడిన సంఘటన మలక్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం మలక్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో నివాసం ఉంటున్న ఐదు సంవత్సరాల బాలుడి పై ఇంటి సమీపంలో ఉంటున్న 14 సంవత్సరాల మైనర్ బాలుడు పతంగి ఇప్పిస్తానని చెప్పి తీసుకెళ్లి లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఇంటికి వచ్చిన ఐదు సంవత్సరాల బాలుడి బట్టలకు ఉన్న రక్తపు మరకలను గమనించిన కుటుంబ సభ్యులు ఏమి జరుగిందని ప్రశ్నించడంతో జరిగిన విషయం చెప్పాడు. దీంతో సంఘటన గురించి పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు సంఘటనా ప్రాంతానికి వెళ్లి లైంగిక దాడికి పాల్పడిన 14 సంవత్సరాల మైనర్ బాలుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అదే విధంగా బాధిత బాలుడిని భరోసా సెంటర్‌కు పంపించడం జరిగిందని పోలీసులు తెలిపారు. ఈ మేరకు మలక్ పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

అనుమానాస్పదస్థితిలో విద్యార్థిని ఆత్మహత్య

హయత్ నగర్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :
అనుమానాస్పద స్థితిలో 10 వ తరగతి విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న సంఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు... కుంట్లూరు గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు కుమార్తె రితిక (15) స్థానికంగా లయోలా స్కూల్‌లో 10 వ తరగతి చదువుతోంది. అదే పాత శాలలో చదివే తోటి విద్యార్థి వినయ్ కొంతకాలంగా ఇన్స్టాగ్రా మ్, వాట్స్ యాప్ లలో ఆమెతో చాటింగ్ కొనసాగిస్తున్నాడు. ఈ క్రమంలో గురువారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో కుటుంబ సభ్యులు ఇంట్లో లేని సమయంలో రితిక సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న రితిక తల్లిదండ్రులు రాత్రి 7 గంటల సమయంలో ఇంటికి చేరుకుని తమ కూతురు మరణించినట్లు గమనించి మృతదేహాన్ని స్వగ్రామం నాగార్జున సాగర్ లోని హిల్ కాలనీకి తరలించారు. విషయం తెలుసుకున్న హయత్ నగర్ పోలీసులు వెంకటేశ్వర్లు తండ్రి కేశవ ద్వారా ఫోన్లో ఫిర్యాదు తీసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పంపించి కేసు దర్యాప్తు చేస్తున్నారు. రితిక మృతికి కారణాలు తెలియ రాలేదని... దర్యాప్తు పూర్తయిన తరువాత వివరాలు వెల్లడి స్తామని పోలీసులు తెలిపారు.